ఏజంట్లు కావలెను

విజయవాడ నుంచి త్వరలో వెలువడనున్న (PATRIOT) "పేట్రియాట్" ఇంగ్లీషు దిన పత్రికకు ఆంధ్రప్రదేశ్ అంతటినుంచీ ఏజంట్లు కావలెను.

ఈ క్రింది చిరునామాకు ఫిబ్రవరి 25 వ తేదీలోగా దరఖాస్తులు చేసుకొన వచ్చును.

The Resident Director
RAISINA PUBLICATIONS LTD.
LINK HOUSE, VIJAYAWADA - 4

VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

702929

సంపుటి 18 సంచిక 306] విజయవాడ 11—2—1969 మంగళవారం [6 పేజీలు 12 పై.

100% తెలిసిన సూటింగులకు, షర్టింగులకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు
గవర్నరుపేట • విజయవాడ

బొంబాయిలో శివసేన గూండాలచే లూటీలు, గృహదహనాలు

నిన్నా, నేడు పోలీస్ కాల్పుల్లో మొత్తం 17 మంది మరణం: నగరంలో కర్ఫ్యూ ఉత్తర్వులు అమలు

పంజాబ్ ఎన్నికల ఫలితాలు

మొత్తం నియోజక వర్గాలు 104 ఇంతవరకు ప్రకటించిన ఫలితాలు 49

పార్టీలు	గెలిచిన సీట్లు	పోటీచేసిన సీట్లు
కాంగ్రెస్	13	103
అకాలీదళ్	22	66
జనసంఘం	6	32
కమ్యూనిస్టుపార్టీ	2	26
మార్క్సిస్టుపార్టీ	2	9
స్వతంత్రపార్టీ	—	7
ఎస్. ఎస్. పి.	1	7
రిపబ్లికన్‌పార్టీ		33
జనతాపార్టీ (గిల్)		12
ఇండిపెండెంట్‌లు		
పి.యస్.పి.	1	

శాంతి భద్రతల రక్షణకు సైనిక దళాలు సన్నద్ధం

బొంబాయి, ఫిబ్రవరి 10

మహారాష్ట్ర - మైసూర్ సరిహద్దు వివాదాన్ని త్వరగా పరిష్కరించాలని ఆందోళన ప్రారంభించి, నిషేధాజ్ఞలు ధిక్కరిస్తూ బొంబాయిలో గృహదహనాలు, లూటీలు తదితర అత్యాచారాలకు పాల్పడుతున్న శివసేనపై పోలీసులు నిన్న, నేడు కాల్పులు జరపగా మొత్తం ఇప్పటికి 17మంది చనిపోయారు. మృతులసంఖ్య యింకా అధికంగావుండవచ్చునని తెలుస్తున్నది.

నిన్న కాల్పులలో 8మంది చనిపోగా యీరోజుఉదయం దాదార్ మాహిం ప్రాంతాల్లో జరిగిన కాల్పులలో యిద్దరు చనిపోయారు. మిగతావారు హాస్పిటల్లో చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు.

బొంబాయిలో శివసేన గూండాలు అనేక హోటళ్ళను, రైల్వే స్టేషన్‌లను లూటీచేశారు. పాల కేంద్రాలను తగులబెట్టారు. నిన్న 300 చోట్ల గృహదహనాలు, లూటీలు జరిగాయి. ఈ రోజు యింకా ఈ అరాచక చర్యలు కొనసాగుతున్నాయి. కర్ఫ్యూ విధించబడింది. అవసరమైనప్పుడు సాయం చేయడానికి వీలుగా అప్రమత్తతగా వుండాలని సైన్యానికి ఆదేశించబడింది.

బొంబాయిలోని దాదార్ ప్రాంతంలో లూటీలు, గృహదహనాలు కొనసాగిస్తున్న శివసేన గూండాలపై నేడు తిరిగి పోలీసులు కాల్పులు జరపగా యిద్దరు చనిపోయారు. ఆరుగురు గాయపడ్డారు.

కిరాణా మార్కెట్టును గూండాలు తగులబెట్టారు. రాళ్ళవర్షం కురిపించారు. కాల్పులలో చనిపోయినవారిలో ఒకరివద్ద ఆసిడ్ బల్బులున్నాయని, అతడు వాటిని విసరివేయబోతుండగా కాల్పులు జరిపినట్లు పోలీసులు ప్రకటించారు.

అగ్నిమాపక దళాలు వచ్చేముందుగానే పోలీసులు ఆ మంటలను ఆర్పివేశారు.

దాదార్ ప్రాంతంలో అనేక హోటళ్ళు దోచారు.

తరువాత బారకాసులుగా ఉపయోగించే దానికి పెద్ద చెట్టును నరుకుతుండగా రెండవ దఫా కాల్పులు జరిపామని పోలీసులు తెలిపారు.

పోలీసు డిప్యూటీ కమిషనర్ రెండియర్ నాయకత్వాన పోలీసు బృందం ప్రమాద స్థలానికి వచ్చి 5 గురుని అరెస్టు చేసింది.

దాదర్ ప్రాంతంలో మొత్తం 20 రౌండ్లు పోలీసులు కాల్పులు జరిపారు.

కారు దగ్ధం

దక్షిణ బొంబాయిలోని విరర్‌దాయ్ రోడ్‌లో ఒక కారును తగులబెట్టారు. ఘన స్వాడీ, గిర్ గాంలలో గృహదహనాలు జరిగాయి.

మంత్రివర్గ సమావేశం వాయిదా

పేటిషుండి పూనాలో ప్రారంభం కావలసిన మహారాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది.

బొంబాయిలో కర్ఫ్యూ

నిన్నరాత్రి 8 గంటలనుండి యీరోజు ఉదయం 5 గంటలకు వరకూ కర్ఫ్యూ పున్న ప్రాంతంలో తిరిగి మధ్యాహ్నం ఒంటిగంట నుండి కర్ఫ్యూ విధించబడుతుందని పోలీసు కమిషనర్ యి. యస్. మదోక్ నేడిక్కడ పి. టి. ఐ. విలేకరికి చెప్పారు.

తాత్కాలికంగా విధించిన యీ కర్ఫ్యూ సాయంత్రం ఆరు గంటల వరకు వుంటుంది.

పల్లోలిత ప్రాంతాలలో రాత్రి 8 గంటల నుండి రేపు ఉదయం 6 గంటల వరకూ కర్ఫ్యూ వుంటుందని అన్నారు.

ఈరోజు కూడా పెరెల్‌వాల్‌బాగ్ తదితర ప్రాంతాలలో శివసేన గూండాలు రాళ్ళు రువ్వారనీ కాబట్టి కర్ఫ్యూ విధించాలని నిర్ణయించి

(మిగతా 2 వ పేజీలో)

ఆంధ్ర-తెలంగాణా ఉద్యమ సందర్భంగా 1600మంది అరెస్టు ఏడుగురి మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 10

తెలంగాణా, ఆంధ్ర ఉద్యమాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో యింతవరకు మొత్తం 1600 మంది అరెస్టు చెయ్యబడ్డారని పోలీసు అధికారులు తెలిపారు.

పోలీసులు ఎత్తివేసిన కాల్పుల్లో 7 గురు మరణించారు. ఈ ఏడుగురిలో పజీవ దహనం చెయ్యబడిన శ్రీ రంగాచార్యులు లేరు.

కాల్పులు జరిగిన చోటు	మృతుల సంఖ్య
షంషాబాద్	—
సరాతిపేట	1
కోదాడ	2
గద్వాల్	1
శ్రీశైలం	2
గోదావరి ఖని	—
నాగార్జునసాగర్	1
బెల్లంపల్లి	—

దాదాపు తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల్లోని పెద్దపట్నాలన్నింటిలోను 144 వ సెక్షను అమల్లోవుంది.

ఈరోజున రాష్ట్రంలో దుర్ఘటనలేమీ జరుగలేదని పోలీసు అధికారులు తెలిపారు.

కేరళ కౌలుదారుల బేదఖలు చట్టానికి అసెంబ్లీ ఆమోదం

తిరువనంతపురం, ఫిబ్రవరి 10

కౌలుదారుల బేదఖలు (నవరణ) చట్టాన్ని కేరళ శాసనసభ నేడు ఆమోదించింది.

రాష్ట్రంలో ట్రాక్టర్ అద్దె కేంద్రాలు

ఏర్పాటుకు వ్యవసాయ - పారిశ్రామిక కార్పొరేషన్ సన్నాహాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వ్యవసాయ యంత్రాలను అద్దెకు యిచ్చే కేంద్రాలను రాష్ట్ర వ్యవసాయ - పారిశ్రామిక కార్పొరేషన్ ఏర్పాటుచేస్తోంది.

ఈ విషయాన్ని నేడు యిక్కడ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వెల్లడించారు.

ఇటువంటి కేంద్రాల్లో మొట్టమొదటిది నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో ఈ సంవత్సరం మార్చినెలలోగా ఏర్పాటు చేయబడుతుంది. ప్రతి కేంద్రంలో అతి అధునాతన పరికరాలుగల 60 వజ్రాల ట్రాక్టరు వుంటుంది. వివిధ సైజులలో తొమ్మిది క్రాలర్ ట్రాక్టర్లు వుంటాయి అవసరమైనచో డ్రిల్లింగ్ యంత్రాలు కూడా వుంచుతారు.

ఈ కార్పొరేషన్ ఏర్పాటు అయిన పదిసంవత్సరాల అనంతరం దీని అభివృద్ధికి సంబంధించిన రెండవ వివేదికను సమర్పిస్తూ ఆయన వందలకొలది ట్రాక్టర్లు ఈ కార్పొరేషన్ తెప్పిస్తుందనీ రెండువారాల్లో 485 ట్రాక్టర్లు బొంబాయినుండి వస్తాయనీ అన్నారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 34 యూనిట్లను తెలివాడనీ 20 జిల్లాలలో 74 డ్రిల్లింగ్ యంత్రాలను పనిలో పెట్టామనీ యింతవరకు 718 బావులను త్రవ్వామని ఆయన అన్నారు.

నాగాలాండ్‌లో తుదిరోజు పోలింగ్

కోహిమా, ఫిబ్రవరి 10

నాగాలాండ్ మధ్యంతరఎన్నికల్లో మూడో రోజు (అఖరిరోజు) పోలింగ్ నేడుదయం ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయింది. మొత్తం 36 నియోజకవర్గాలలో ఈరోజు పోలింగ్ జరిగింది.

6, 8 తేదీల్లో 34 నియోజక వర్గాల్లో పోలింగ్ పూర్తయింది.

కోహిమాలో ఉదయం పోలింగ్ మందకొడిగా వుంది. కాని 10 గంటలకల్లా చురుగ్గా సాగింది.

ఈ రోజు పోలింగు జరిగిన నియోజక వర్గాల్లో ముఖ్య మంత్రి అంగామా పోటీ చేస్తున్న నియోజకవర్గం కూడా వుంది. ఈయనపై మిత్రో ప్రధానకార్యదర్శి ఎ. జడ్. ఫిజో మేనకోడలు శ్రీమతి రాలోనైజ పోటీ చేస్తున్నది.

తమిళనాడు నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకారం: నెడుంచెజియన్‌తప్ప మిగిలిన పాత మంత్రులందరికీ స్థానం

మద్రాసు, ఫిబ్రవరి 10

శ్రీ యమ్. కరుణానిధి నాయకత్వాన 7 గురు సభ్యులున్న తమిళ నాడు నూతన మంత్రి వర్గం నేటి మధ్యాహ్నం 3 గంటల 45 నిమిషాలకు రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేసింది.

శ్రీ వి. ఆర్. నెడుంచెజియన్ మినహా అన్నాడుర్కై మంత్రివర్గంలో వున్న మిగిలిన మంత్రులంతా కొత్త ప్రభుత్వంలో వున్నారు.

నూతన మంత్రివర్గ ప్రమాణ స్వీకారం గురించి నేటి మధ్యాహ్నం శ్రీ కరుణానిధి పత్రికలవారికి తెలియచేస్తూ శ్రీ నెడుంచెజియన్‌నుమాత్రం మంత్రివర్గంలో చేరేటట్లు ఒప్పించలేనికి ముందుమాత్రం తన ప్రయత్నాలు కొనసాగుతాయని అన్నారు.

ఇదివరకు తన క్రిందవున్న శాఖలతో పాటు, శ్రీయుతులు అన్నాడురై, నెడుంచెజియన్‌చేత నిర్వహించినశాఖలుకూడా తాత్కాలికంగా తన అధీనంలోనే వుంటాయని శ్రీ కరుణానిధి అన్నారు.

మిగిలిన మంత్రులకు ఎవరికి శాఖలు వారికే వుంటాయి. ఇది కేవలం తాత్కాలిక ఏర్పాటు అని శ్రీ కరుణానిధి చెప్పారు.

శ్రీనెడుంచెజియన్ తుది నమాధానం వచ్చినారు. వచ్చేయిదురోజుల్లో మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని అన్నారు.

తరువాత ఉదయం శ్రీ నెడుంచెజియన్‌తో శ్రీ కరుణానిధి 45 నిమిషాలపాటు చర్చలు జరిపారు.

భుట్టో విడుదల

కరాచీ, ఫిబ్రవరి 10

పాకిస్తాన్ పదేళ్ళాంగ శాఖ మాజీమంత్రి భుట్టో విడుదలను పట్టిన పాకిస్తాన్ హైకోర్టు ఉత్తర్వు నుంచి చింది. భుట్టోను గృహ నిర్బంధంలో వుంచవచ్చునని అన్నది.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ ప్రజల్ని రెచ్చగొడుతున్నారని ఈయనను ప్రభుత్వం అరెస్టు చేసింది.

బయాఫ్రాకు ఫ్రాంసు ఆయుధాలు

వెలకు 600 టన్నులు

లండన్, ఫిబ్రవరి 10

గత ఆదివారాల్లో బయాఫ్రాకు ఫ్రాంసు ఆయుధాల సరఫరా అయిదురెట్లు పెరిగింది. వారానికి 150 టన్నుల ఆయుధాలను ఫ్రాంసు బయాఫ్రాకు యిస్తున్నట్లు నందే పెల్లిగ్రాఫ్ పత్రిక తెలియచేసింది.

స్పిరిడినోవ్ భారత్ పర్యటన

సుప్రీంసోవియట్ అధ్యక్షులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

సోవియట్ యూనియన్ సుప్రీం సోవియట్ అధ్యక్షులు ఐ స్పిరిడినోవ్ సతీసమేతంగా యీ నెల 12 న భారతదేశం వస్తున్నారు. పార్లమెంటు సమావేశాలపై వస్తున్న స్పిరిడినోవ్ యీ నెల 22 వరకు మనదేశంలో పర్యటిస్తారు.

రాష్ట్రపతి, ప్రధాని, ఉపప్రధాని, లోక్‌సభ స్పీకర్, రాజ్యసభాధ్యక్షులు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రులతో ఆయన సంప్రదింపులు జరుపుతారు.

స్పిరిడినోవ్ పంచశీల మాస్కో తిరిగి వెళ్ళేముందు బొంబాయి, బెంగుళూరు, ఆగ్రా, తండీపూర్‌లను కూడ దర్శిస్తారు.

మద్రాసుకు కృష్ణాజలాలు

ముఖ్యమంత్రి సుముఖత

హైదరాబాద్, ఫిబ్రవరి 10

కృష్ణానది నీరు మద్రాసు పట్టణ అవసరాలకు వినియోగించుకునే విషయంలో తన ప్రభుత్వం మనఃపూర్వకంగా సహాయ పడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడ అన్నారు.

గుల్జారీ కమిషన్ చేసిన నూతన మేరకు 15 టి. ఎం. సి. అడుగుల నీరును మద్రాసు వాడుకోవచ్చునని ఆయన చెప్పారు.

గుల్జారీ కమిషన్ నిపారసు ప్రకారం. కృష్ణానది నీటి వినియోగదార్లయిన ఆంధ్ర. మహారాష్ట్ర. మైసూరు రాష్ట్రాలు మద్రాసు పట్టణానికి నీటి. ఎం. సి. చొప్పున నీరు యివ్వవలసి వుందని ఆయన చెప్పారు.

మధ్యంతర ఎన్నికలు:

బీహార్ రాష్ట్రం ఎన్నికల ఫలితాలు

మొత్తంనియోజకవర్గాలు 318 ఇంతవరకు ప్రకటించినవి 10

పార్టీలు	గెలిచిన స్థానాలు	పోటీ చేసిన స్థానాలు
కాంగ్రెస్	4	318
జనసంఘం	1	301
కమ్యూనిస్టుపార్టీ		162
మార్క్సిస్టుపార్టీ		29
లోక్‌తాంత్రిక్‌దళ్		105
ఎస్. ఎస్. పి.	1	188
పి. ఎస్. పి.		95
భారతీయ క్రాంతిదళ్		112
జనరాపార్టీ (రాంఘర్‌రాజా)	3	139
శోషిత్‌దళ్ (మండల్)		120
ప్రొటిస్టర్లాక్		66
స్వతంత్రపార్టీ		40
ఇండిపెండెంట్‌లు	1	204
ఇతరములు		

మధ్యంతర ఎన్నికలు:

ఎన్నిక ఫలితాల వివరాలు

నేడు మొత్తం 404 నియోజక వర్గాల ఫలితాలు ప్రకటించబడతాయి. వీటిలో ఉత్తర ప్రదేశ్ 276, పంజాబ్ 63, బీహార్ 63, బెంగాల్ 2 స్థానాల ఫలితాలున్నవి.

జలంధర్ కంటోన్మెంటులో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

మొత్తం పోలైన ఓట్లు:	34,975
సర్దూసింగ్ (కాం)	13,213
రాజిందర్‌సింగ్ (ఇండి)	9,926
రమేష్‌చంద్ర (ఇండి)	8,205
అమర్‌నాథ్‌మార్ (ఇండి)	2,176
జస్వంత్‌సింగ్ (లేబర్)	442
సీతారామ్ ఖురానా (జనతా)	373
చెల్లనివి	634

సరోత్‌మెహా (షె) లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

మొత్తం:	67,406
పోలైనవి:	47,738
సుందరసింగ్ (కాం):	27,510
రూప్‌చంద్ (జనసంఘ్):	18,525
చెల్లనివి	1,703

కదియాన్ నియోజకవర్గంలో అకాలీఅభ్యర్థి గెలుపు

మాజీ కాంగ్రెసుమంత్రి శ్రీ గురుబచన్ సింగ్‌పై అకాలీదళ్ అభ్యర్థి సత్నాంసింగ్ బజ్వా కదియాన్ నియోజకవర్గంలో గెలుపొందారు.

మాలేర్ ఖాట్లలో అకాలీ అభ్యర్థి గెలుపు

మొత్తం 60,954 ఓట్లకు పోలైన ఓట్లు 48,433.

నవాబ్ ఇఫ్తికార్ అలీఖాన్ (అకాలీ)	27,770
భజసింగ్ (కాం)	15 298
నూర్ మొహమ్మద్ (ఇండి)	4,181
చెల్లని ఓట్లు	1,184

మోగాలో ఎస్. ఎస్. పి అభ్యర్థి గెలుపు

మొత్తం: 69,145, పోలైన ఓట్లు :51,500

రూప్‌లాల్ (ఎస్. ఎస్. పి.)	19,978
హర్నన్‌సింగ్ (అకాలీ)	17,998
సత్‌దేవ్ సూద్ (కాం)	11,842
తారాసింగ్ (ఇండి)	686
చెల్లని ఓట్లు	996

సూరిత్ ఓటమి

మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ హరికిషన్ సింగ్ సూరిత్ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఉమారావు సింగ్ చేతిలో 3000 ఓట్లతో ఓడిపోయారు.

సురిందర్ సింగ్ కైరాన్ గెలుపు

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ కుమారుడు శ్రీ సురిందర్ సింగ్ కైరాన్ (అకాలీదళ్) గెలుపొందారు.

సురిందర్ తన బంధువు అయిన జస్వంత్‌సింగ్ కైరాన్ (కాంగ్రెసు) హర్దీప్ సింగ్ సాంధూ (ఇండిపెండెంటు)లను ఓడించారు.

గుర్నాంసింగ్ ఎన్నిక

పంజాబ్ మాజీ ఐక్యసంఘటన ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ (అకాలీ), మాజీ ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్‌సింగ్ గిల్‌ను ఓడించారు.

రారేవాలా ఓటమి

పంజాబ్‌లోని పాయల్ నియోజకవర్గంలో ప్రస్తుతం అకాలీ టికెట్‌పై పోటీచేసిన కాంగ్రెస్ మాజీ శాసనసభ పార్టీ నాయకుడు శ్రీ గియానిసింగ్ రారేవాలా ఇండిపెండెంట్ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు.

ధనౌలా నియోజకవర్గంలో మార్క్సిస్టు అభ్యర్థి గెలుపు

సంగర్‌పూర్ జిల్లాలోని ధనౌలా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ దేవేంద్ర సింగ్‌పై మార్క్సిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ హరిదిత్ సింగ్ భట్టల్ 623 ఓట్ల మెజారిటీతో ముఖాముఖీ పోటీలో గెలిచారు.

ఉత్తరప్రదేశ్‌లో హరియా (షెడ్యూల్డులో) కాంగ్రెస్ గెలుపు

మొత్తం: 1,02,916	పోల్: 35,516
లూలా (కాం)	13,309
బైతూ (పి. యస్. పి)	5,078
బుతీరామ్ (జనసంఘ్)	10,252
రాం అవతార్ (బి కె డి)	3,054
రామ్‌దేవ్ (రిపబ్లికన్)	2,363
చెల్లని ఓట్లు	1,460

చరణ్‌సింగ్ విజయం

ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ (భారతీయ క్రాంతిదళ్) గెలుపొందారు.

శ్రీ సింగ్ తన సమీప కాంగ్రెసు ప్రత్యర్థితోపాటు ముగ్గురు అభ్యర్థులను ఓడించారు.

మందర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

పాట్నా, ఫిబ్రవరి 10

రాంచీ జిల్లాలోని మందర్ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ క్రిషన్ భగత్ గెలిచారు.

ఈ నియోజకవర్గంలో ఆరుగురు అభ్యర్థులు పోటీ చేశారు.

ఉత్తరప్రదేశ్ ఫలితాల వివరాలు

మొత్తంనియోజకవర్గాలు 425 ఇంతవరకు ప్రకటించినవి 117

పార్టీలు	గెలిచిన సీట్లు	పోటీచేసిన సీట్లు
కాంగ్రెస్	62	423
జనసంఘం	11	397
భారతీయ క్రాంతిదళ్	19	402
ఎస్. ఎస్. పి.	5	258
పి. ఎస్. పి.		92
కమ్యూనిస్టుపార్టీ	2	106
మార్క్సిస్టుపార్టీ		24
రిపబ్లికన్‌పార్టీ		178
మజ్దూర్ పరిషత్		96
ఇండిపెండెంట్‌లు	5	
స్వతంత్ర	1	

పి. బి. గుప్తా గెలుపు

ఉత్తరప్రదేశ్‌లోని నరోఢనా నియోజకవర్గంనుండి జరిగిన ఎన్నికలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. బి. గుప్తా, జనసంఘ్ అభ్యర్థిని ఓడించి గెలుపొందారు.

శ్రీ డాంగ్ విజయం

అమృతసర్ పశ్చిమ నియోజక వర్గంనుంచి కమ్యూనిస్టు నాయకులు మాజీ ఆహారమంత్రి శ్రీ సత్యపాల్ డాంగ్ 7 వేల మెజారిటీతో విజయం పొందారు.

కల్వకుర్తి ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 10

కల్వకుర్తి నియోజకవర్గంనుండి రాష్ట్ర శాసనసభకు జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జయపాల్‌రెడ్డి గెలుపొందారు.

ఓట్ల వివరాలు:

జయపాల్‌రెడ్డి (కాంగ్రెసు)	22588
సత్యనారాయణరెడ్డి (యస్. యస్. పి.)	18,389

సోమనాథ్ లాహిరి భట్టాచార్య గెలుపు

బెంగాల్ ఐక్యసంఘటన మాజీమంత్రులు

పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ సోమనాథ్‌లాహిరి గెలుపొందినట్లుగా ప్రకటించారు.

బారుకిపూర్ నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థితో జరిగిన ముఖాముఖి పోటీలో శ్రీ లాహిరి 11,973 మెజారిటీతో గెలుపొందారు.

కాలీగంజ్‌లో వర్కర్స్ పార్టీ అభ్యర్థి ఎన్నిక

మొత్తం 66,481 ఓట్లలో 41,003 చెల్లినవి.

జ్యోతిభూషణ్ భట్టాచార్య (వర్కర్స్ పార్టీ) (ఐక్యసంఘటనకు చెందిన మాజీ మంత్రి) 22,941

రణదేవ్ చౌధరి (కాం) 17,858. జహాంగీర్ అలీ (ఇండియన్ నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్) 204.



పాక్ రాజకీయ నాయకులవిడుదల

—అయూబ్ ప్రభుత్వ ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

ప్రతిపక్షపార్టీల ప్రజాతంత్ర కార్యావరణ కమిటీ సమావేశం కొద్దిగంటల్లో సమావేశం అవుతుందనగా తూర్పు పాకిస్తాన్‌కు చెందిన ముగ్గురు ముఖ్య నాయకుల్ని అయూబ్‌ఖాన్ ప్రభుత్వం నేడు విడుదల చేసింది.

సంప్రదింపులకు రావలసిందిగా అయూబ్ పంపిన ఆహ్వానాన్ని పరిశీలించటానికి ప్రజాతంత్ర కార్యావరణ కమిటీ సమావేశం జరుగుతున్నది.

ప్రొఫెసర్ ముజఫర్ అహ్మద్ దివాన్ మహబూబ్ అలీ. సయ్యద్ అల్తాఫ్ హుస్సేన్ లతోపాటు మరో 141 మంది రాజకీయ ఖైదీల విడుదలకుకూడా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ఇలా వుండగా ఢాకాలో సమావేశం అవుతున్న అధికార ముస్లింలీగ్ పార్టీ కౌన్సిల్ సమావేశం, ఇటీవల ఆందోళనలో అరెస్టయిన విద్యార్థుల్ని విడుదల చేయాలని కోరుతూ తీర్మానించింది.

దేశపరిస్థితి గురించి చర్చించటానికి సమావేశం కావటానికి, తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌లకు చెందిన ప్రతిపక్షపార్టీల నాయకులు ఢాకా వచ్చారు.

నేషనల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడయిన శ్రీ ఎన్. అమీన్ యింటివద్ద ఈ సమావేశం జరుగుతుంది.

విద్యార్థులు ఢాకాలో ప్రహ్మాండమయిన సభ జరిపి 11 అంశాలు గల ఒక కోర్కెల పత్రాన్ని విడుదల చేశారు. అయితే దుర్ఘటన లేవీ జరగలేదు.

ఉభయ పాకిస్తాన్‌లలోని పట్టణాలు, నగరాల మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు ఎన్నికలు జరపాలని ముస్లింలీగ్ కౌన్సిల్ కోరింది.

ప్రతిపక్షాల తీవ్ర ప్రతిఘటనకు గురవుతున్న విశ్వవిద్యాలయాల అర్డినెన్సును రద్దు చేసి దానిస్థానే అందరికీ ఆమోద యోగ్యమయిన చట్టం తేవాలని కోరింది.

పరస్కాల్ వివాదం పరిష్కారానికి అయూబ్ ప్రభుత్వం గట్టి కృషిచేయాలని అర్థించింది.

సమావేశం ముగింపు సందర్భంగా అయూబ్ మాట్లాడుతూ ఉభయ పాకిస్తాన్‌ల మధ్య సమానత్వం సాధించటానికి కృషి చేస్తానని అన్నారు. రెండు రాజ్యాల మధ్య అసమానతల తొలగింపును గట్టి కృషి జరుగుతుందని తెలిపారు.

తూర్పు పాకిస్తాన్‌లో కూడా ఒక అణు విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తామని హామీ యిచ్చారు.

ముస్లింలీగ్ అధ్యక్షుడుగా తిరిగి అయూబ్ నిన్న ఎన్నికయ్యారు.

సివిల్ ఉద్యోగుల విరసంతో వైఖరే ప్రస్తుత అశాంతికి ప్రధాన కారణమని లీగ్ సభ్యులు తమ ప్రసంగాలలో చెప్పారు.

అయూబ్‌తో చర్చలకు మౌలానా బసానీ తిరస్కృతి

ప్రతిపక్ష నాయకులకు - అయూబ్‌ఖాన్‌కు మధ్య జరిగే చర్చలలో పాల్గొనటానికి పెకింగ్ అనుకూల నేషనల్ అవామీపార్టీ నాయకుడు మౌలానా బసానీ నేడు తిరస్కరించారు.

అమెరికా అనుకూల పత్రిక "యిస్టోపాక్" తిరిగి త్వరలో ప్రచురణ ప్రారంభం కాబోతున్నదని కరాచీరేడియో ప్రకటించింది.

ఈ పత్రిక ప్రెస్‌ను 1966 నవంబరులో అయూబ్ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది.

ప్రతిపక్షాలపై విద్యార్థుల వత్తిడి

అయూబ్ ప్రభుత్వంతో రాజీ పడవద్దని ఢాకా విద్యార్థులు నేడు హెచ్చరించారు.

ఈ సందర్భంగా విద్యార్థి కార్యావరణ కమిటీ 11 అంశాలు గల కోర్కెల పత్రాన్ని విడుదల చేస్తూ, ఈ పత్రంలోని కోర్కెలు ఆమోదించని పక్షంలో అయూబ్‌తో రాజీకి ప్రతిపక్షాలు అంగీకరించరాదని కోరారు.

ఫిబ్రవరి 17 వ తేదీన ప్రతిపక్షాలకు అయూబ్‌కు మధ్య చర్చలు జరగవలసివుంది.

ఇద్దరు శాసనసభ్యుల రాజీనామా

పెకింగ్ అనుకూల నేషనల్ అవామీ పార్టీకి చెందిన ఇచువురు జాతీయ అసెంబ్లీ సభ్యులు అయూబ్ ప్రభుత్వ విధానాలకు నిరసనగా శాసన సభ్యత్వాలకు రాజీనామా యిచ్చారు.

పశ్చిమ జర్మన్‌ల ప్రయాణంపై తూర్పు జర్మనీ నిషేధం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

పశ్చిమ జర్మనీ అధ్యక్షుని ఎన్నుకొనేందుకు పశ్చిమ బెర్లిన్‌కు వెళ్ళే పశ్చిమ జర్మనీ ఫెడరల్ అసెంబ్లీ సభ్యులు, తమ భూభాగం గుండా వెళ్ళడాన్ని తూర్పుజర్మనీ నిషేధించనున్నదని కమ్యూనిస్టుపార్టీ పత్రిక నేడు తెలిపింది.

తూర్పుజర్మనీ దేశవ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆమోదించిన శాసనం అనుసరించి ఈ నిషేధం జరుగుతున్నది.

ఆ శాసనం ప్రకారం ఫెడరల్ అసెంబ్లీ సభ్యులు, అంటే సంఖ్యలో రాష్ట్ర పార్లమెంటు సభ్యులు తూర్పు బెర్లిన్‌లో ప్రవేశించడాన్ని నిషేధించారు.

పశ్చిమ జర్మనీ సైనిక జనరల్స్ ఆఫీసర్లు, సైన్యాధ్యక్షులు, పార్లమెంటు రక్షణ కమిటీల సభ్యులు తూర్పు బెర్లిన్‌గుండా వెళ్ళడాన్ని నిషేధించారు.

పశ్చిమజర్మనీ విమర్శ

తూర్పు-పశ్చిమ జర్మనీలమధ్య క్రొత్తగా ఉద్రిక్తత పెంపుదలను తూర్పుజర్మనీ, సోవియట్ యూనియన్‌లు ప్రవేశపెట్టాయని పశ్చిమ జర్మనీ ప్రతినిధి విమర్శించారు.

పశ్చిమజర్మనీ పార్లమెంటు సభ్యులు, సాయుధబలగాల సభ్యులు తూర్పుబెర్లిన్ గుండా రావడాన్ని నిషేధించడం మాజీజర్మన్ రాజధానిపై నాలుగు అగ్రరాజ్యాల ఒప్పందాన్ని ఉల్లంఘించడమూ, అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమూనని ఆ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

దుండగులకు కమ్యూనిస్టు పార్టీ హెచ్చరిక

వరంగల్, ఫిబ్రవరి 9

జనగాం ప్రాంతంలో ఆంధ్రులకు రక్షణ కల్పించిన కమ్యూనిస్టు పార్టీ సభ్యులపై ప్రతీకార చర్యకు తలపడుతున్నదుండగులను వరంగల్ జిల్లా కమ్యూనిస్టు సమితి హెచ్చరిక చేసింది.

ఆంధ్ర ఉద్యోగులను రక్షించి తలదాచుకునేందుకు చోటు యిచ్చినందుకు దుండగులు కమ్యూనిస్టులపై ప్రతీకార చర్య తీసుకోవాలనే ప్రయత్నంలో వున్నారు.

జిల్లా కార్యదర్శి శ్రీ గోపాలరావు ఈనెల 8 న జనగాం ప్రాంతంలో పర్యటించి ఆంధ్ర ప్రాంతం వారిని పరామర్శించారు.

పరిస్థితి ప్రశాంతంగా వున్న దృష్ట్యా ఆంధ్రఉద్యోగులుఅంతాతిరిగివెళ్ళాలని, వారికి ప్రజలుతగురక్షణ యివ్వాలనిఆయనకోరారు.

భావ సమైక్యతా సాధనకు, తెలంగాణా హక్కుల అమలుకు రాష్ట్ర ప్రజలంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జంషెడ్‌పూర్‌లో విద్యాసంస్థల మూసివేత

జంషెడ్‌పూర్, ఫిబ్రవరి 9

జంషెడ్‌పూర్ పట్టణంలోని అన్ని విద్యా సంస్థలు, కాలేజీలను వారం రోజులపాటు మూసివేశారు.

పట్టణంలో శాంతి, భద్రతలను కాపాడేందుకుగాను అన్ని విద్యాసంస్థలను మూసివేయవలసిందిగా సింగ్‌భం పోలీసు డిప్యూటీ కమీషనర్, విద్యాశాఖ అధికారులను కోరటం జరిగింది.

'ప్రజాతంత్ర-అభివృద్ధి నిరోధక శక్తుల మధ్య పోరాటం'

మధ్యంతర ఎన్నికలపై సోవియట్ పత్రిక వ్యాఖ్య

మాస్కో, ఫిబ్రవరి 10

ప్రస్తుతం భారత దేశంలోని నాలుగు రాష్ట్రాలలో జరుగుతున్న మధ్యంతర ఎన్నికలు ప్రజాస్వామ్యం, అభివృద్ధి నిరోధక శక్తుల మధ్య జరుగుతున్న పోరాటాన్ని ప్రతిబింబిస్తున్నాయని ప్రముఖ సోవియట్ రాజకీయ పత్రికలు వర్ణించాయి.

"యూరూబెకోం"పత్రిక రాజకీయవ్యాఖ్యాత వి. యాకుస్ రాసిన"మితవాద అభివృద్ధి నిరోధక శక్తుల నుండి ప్రమాదం" అనే హెచ్చరిక వ్యాసాన్ని ప్రముఖంగా ప్రకటించింది. యిదే భావాన్ని "న్యూటైమ్స్" పత్రిక కూడా ప్రకటించింది. భారతదేశ రాజకీయ,ఆర్థిక తదితర రంగాలలో మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు క్రమంగా చొచ్చుకునివచ్చే అవకాశాలపై ఈ పత్రికలుఆందోళనను వెలిబుచ్చాయి

ఎన్నికలలో పాల్గొంటున్న పార్టీల బలాల అంచనాలను రెండు పత్రికలు తమ పరిశీలన కథనం ప్రకారం ప్రకటించాయి. భారత జాతీయ కాంగ్రెసు గత సార్వత్రిక ఎన్నికల్లో అనేక రాష్ట్రాల్లో దెబ్బతినటం జరిగిందని, కొంతమంది కాంగ్రెసు నాయకులు మితవాద అభివృద్ధి నిరోధక శక్తులకు, గుత్త వ్యాపారులకు దగ్గరగా వున్నారని ఆ పత్రికలు పేర్కొన్నాయి.

సోషలిస్టు దేశాలకు భారత ఎగుమతులు 30 రెట్లు పెరుగుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

సోవియట్ యూనియన్ తదితర తూర్పు యూరప్ దేశాలకు బారత్‌చేసే ఎగుమతులు 1955-56 సంవత్సరంతో పోల్చి చూస్తే 30 రెట్లు పెరిగాయి.1955-56 సంవత్సరంలో ఎగుమతుల విలువ 110 లక్షల డాలర్లువుంటే, 1967-68 లో 3000 లక్షల డాల్లు మేరకు వున్నది.

సోషలిస్టు దేశాలతో చేసుకున్న దీర్ఘకాల వాణిజ్య ఒప్పందంవలన నాలుగవ ప్రణాళిక ఆర్థికత్వాన్ని కొంతమేరకు తగ్గించవచ్చని ప్రణాళికాసంఘ అధ్యక్షుడు డాక్టర్ పితాంబరపంత్ తెలియచేశారు. అయితే ఇదే సందర్భంలో అర్థికంగా ఉపయోగకరమైన వస్తువులనే సోషలిస్టు దేశాలనుండి దిగుమతి చేసుకోవాలని డాక్టర్ పంత్ సూచించారు.

గత 12 సంవత్సరాలలో బ్రిటన్‌కు చేసే ఎగుమతులు 1/5 వంతు మేరకు తగ్గిపోయాయని పంత్ తెలియచేశారు, అమెరికాకు చేసే ఎగుమతులు కొంతమేరకు మాత్రమే పెరిగాయని, ఐతే ఆఫ్రికా దేశాలకుచేసే ఎగుమతులు మాత్రం గత సంవత్సరాలలో వున్న మాదిరిగానే వున్నాయని పంత్ "నాలుగవప్రణాళికా కాలంలో ఎగుమతుల అవకాశాలు" అనే పత్రంలో తెలియ చేశారు.

పెద్ద యెత్తున భారతదేశం ఎగుమతి చేసే అవకాశాలను ప్రస్తావిస్తూ, భారత దేశానికి అవసరమయిన వస్తువులను దిగుమతిచేయగల దేశాలతో దీర్ఘకాల ఒప్పందాలను చేసుకోవాలని సూచించారు. దీనివలన భారత్‌కు, వాణిజ్య సహకార దేశాలకు ఉపయోగకరంగా వుంటుందని అన్నారు.

తేయాకు ఎగుమతి

మొత్తం ఎగుమతులలో తేయాకు ఎగుమతులు 14 శాతం మేరకు వున్నాయని విదేశ వాణిజ్య సంస్థ వెల్లడించింది.

1966-67 సంవత్సరాల మధ్య అమెరికాకు భారతదేశం చేసే తేయాకు ఎగుమతులు 50 శాతం మేరకు తగ్గిపోయాయని ఆ సంస్థ తెలియజేసింది.

ప్రపంచంలో అన్ని దేశాలకు ఎక్కువ మొత్తంలో తేయాకు ఎగుమతి చేయాల్సి వస్తుందేశం. అనుమర్థత నిరుద్యోగం, అధిక ఉత్పత్తి వ్యయంవలన దెబ్బతింటున్నదని ఆ సంస్థ తన నివేదికలో పేర్కొన్నది

బొంబాయిలో కాల్పులు

[1 వ పేజీ తరువాయి]

నట్టు ఆయన చెప్పారు.

సైన్యం సన్నద్ధత

గత మూడు రోజులుగా బొంబాయిలో భారీ ఎత్తున జరుగుతున్న గృహదహనాలు హింసాయుత వర్యలను అణచి వేయడానికి నీటుగా సన్నద్ధంగా వుండవలసిందిగా మహారాష్ట్ర ప్రభుత్వం, సైన్యాన్ని హెచ్చరించింది.

ఇంతవరకు ప్రభుత్వం సైన్య సహాయం అడగలేదనీ అవసరమైతే పౌర అధికారులకు సహాయం చేయడానికి నిలబడవలసిందిగా కోరామని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి తెలియచేశారు.

మార్కెట్లో స్టాక్ ఎక్స్ఛేంజ్ స్తంభన

ప్రధాన వస్తు మార్కెట్లలో వ్యాపారం స్టాక్ ఎక్స్ఛేంజ్ నేడు స్తంభించిపోయింది

తొలి వార్తలు

దుకాణాలు లూటీచేస్తున్న విన్నుగుంపును చెదరగొట్టడానికి పోలీసులు 10 సార్లు కాల్పులు జరిపారు.

ఇక్కడ ఒకరు చనిపోయారు. మద్రాస్ వాంది ప్రాంతంలో దుకాణాలపై విపరీతంగా రాళ్ళు రువ్వారు.

20 బస్సుల దగ్ధం

నిన్న 14, నేడు 6 బస్సులతోసహా మొత్తం 20 "బెస్ట్" బస్సులను తగులపెట్టాడు.

అనేక రైల్వే బోగీలకు నిప్పు ముట్టించాడు. అధికసంఖ్యలో టాక్సీలు, ప్రయివేటు కార్లు ధ్వంసం చేశారు.

హోటల్ లూటీ

ఈ సాయంత్రం ప్రొద్దు పోయినతరువాత సెంట్రల్ బొంబాయిలో కండేవారివద్ద శివసేనకు చెందిన కొందరు దక్షిణభారత దేశానికి చెందిన ఒక యజమాని హోటల్‌ను లూటీచేసి తగులబెట్టారు.

సెంట్రల్ బొంబాయిలో ఫాకూర్‌ద్వార్ వద్ద దజను పాలకేంద్రాలకు నిప్పు అంటించారు.

రాళ్ళ వర్షం

రాత్రి పొద్దుపోయేంతవరకు సెంట్రల్ బొంబాయిలో అక్కడక్కడ శివసేనవారు రాళ్ళవర్షం కురిపిస్తూనే వున్నారు.

బహిరంగసభపై విధించిన ఆంక్షాలనుధిక్కరించాలన్న నిర్ణయంతో 2500 మంది శివసేన వాలంటీర్లు ప్రార్థన సమాజ్‌వద్దకు రావడంతో సెంట్రల్ బొంబాయిలో పర్యటనలు ప్రారంభమైనాయి. తరువాత శివసేన వాలంటీర్లు పోలీసులపై రాళ్ళరువ్వగా వారు లాఠీలు ప్రయోగించారు.

సియోల్ రైల్వే బుకింగ్ ఆఫీసు లూటీ

ఉత్తర బొంబాయిలో శివసేన వాలంటీర్లు సియోల్ రైల్వే బుకింగ్ ఆఫీసు లూటీచేసి స్టేషన్‌ను తగులపెట్టారు.

పశ్చిమ రైల్వే అధికారులు పరిసర ప్రాంతాలకు వెళ్ళే రైళ్ళను నిలుపుదల చేశారు.

మెయిన్‌లైన్‌మీదవున్న ఘాట్‌కోపూర్ రైల్వే స్టేషన్‌ను తగులపెట్టారు. సెంట్రల్ రైల్వే సెక్షన్ హార్బర్ బ్రాంచ్‌లో డాక్ యార్డ్ రోడ్డుస్టేషన్‌ను తగులపెట్టారు.

ధారావీలో బాష్పవాయువు ప్రయోగం

బొంబాయికి 25 మైళ్ళ దూరంలో ధారావద్ద రాళ్ళు విసరుతున్న శివసేన వాలంటీర్లపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

ఈ సందర్భంగా 70 మందిని అరెస్టు చేశారు. లారీచార్జీలో అనేకమందిగాయపడ్డారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించి సమావేశం జరపడానికి ప్రయత్నించడంతో యీ సంఘర్షణ ప్రారంభం అయింది.

శివసేన వలంటీర్లు మూడు దుకాణాలను, హోటళ్ళను తగులపెట్టారు. వీధి దీపాలు బద్దలుచేశారు.

300 ప్రాంతాల్లో దహనాలు

మొత్తం బొంబాయి అంతటా 300 అగ్నిప్రమాదాలు జరిగాయని బొంబాయి అగ్నిమాపక దళాలకు వార్తలు వచ్చాయి.

అయితే శివసేన వలంటీర్లు రాళ్ళు రువ్వుతున్న ఫలితంగా కొన్నింటిని మాత్రమే అర్పగలిగామని అన్నారు.

పోలీసులు అగ్నిమాపక దళాలకు కొన్ని చోట్ల రక్షణ కల్పించలేకపోయారనీ యీ అధికారులు చెప్పారు.

అనేక మంది అగ్నిమాపక దళాలసభ్యులు రాళ్ళ వర్షం పడితంగా గాయపడ్డారు. అనేక అగ్నిమాపక యంత్రాలు ధ్వంసం అయాయి.

సెంట్రల్ బొంబాయిలో మంటలను అర్పడానికి వెళ్ళిన అగ్నిమాపకదళ యంత్రాలు పూర్తిగా ధ్వంసం అయినాయి. శివసేన వాలంటీర్లు అగ్నిమాపక సభ్యులనువిపరీతంగా రాళ్ళతో హింసించారు

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

శాంతి, సామరస్య, సుహృద్భావం నెలకొల్పడంలో అధికారులకు సాయం చేయవలసిందిగా బొంబాయి ప్రజలకు ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటన యిచ్చారు.

ఉస్మానాబాద్ నుండి బొంబాయి రిలిగి వచ్చిన అనంతరం ఆయన ఈ రోజు రాత్రి యీ ప్రకటన యిచ్చారు.

నిన్న బొంబాయి నగరంలో గృహదహనాలు, లూటీలతోసహా అరాచకం హింసాయుత వర్యలు జరగడంపట్ల తనకు ఎంతో బాధగా వుందని అన్నారు.

ఈ తరహా అరాచకాన్ని కావాలని, ప్రజలను, ఆస్తులను నాశనం చేసే వర్యలను ప్రజలు ఖండించగలరని అన్నారు.

సాధ్యమైనంత త్వరలో మామూలు పరిస్థితులు నెలకొల్పడానికి ప్రభుత్వం గట్టి కొద్దిరోజులుగా ఈ విద్రోహులు దడాలు చేస్తున్నారని వార్తలు అందుతున్నాయి.

వర్యలు తీసుకొంటుందని అన్నారు.

రెండు వేల మంది అరెస్టు

గత రెండు రోజులుగా పోలీసులు రెండు వేల మంది దుండగులను అరెస్టు చేశారు. అరెస్టు చేసినవారిని లాకప్‌లో వుంచుటకు స్థలము సరిపోనందువల్ల పోలీసులకు యిది ఒక సమస్య అయి వున్నది.

తమ కస్టడీలో వున్న వారిని జైలు కస్టడీలోకి పోలీసులు పంపుతున్నారు.

గత రెండు రోజులుగా అరెస్టయినవారిని మూచేందుకు ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ నేడు పోలీసు రక్షణలో వివిధ పోలీసు స్టేషన్లకు వెళ్ళారు.

పారిశ్రామిక కేంద్రాల్లో కార్మిక నాయకుల పర్యటన

హైదరాబాద్, ఫిబ్రవరి 10

తెలంగాణా, ఆంధ్ర ప్రాంత ప్రజలలో సుహృద్భావాన్ని పెంపొందింప చేసేందుకు వేర్పాటు ధోరణులకు, విధ్వంసకర శక్తులకు వ్యతిరేకంగా కార్మికులను సమీకరించేందుకు ముఖ్యమైన పారిశ్రామిక కేంద్రాలలో పర్యటించాలని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నిశ్చయించింది.

తెలంగాణా ప్రాంతంలో నివసిస్తున్న ఆంధ్రులకు రక్షణ కల్పించటంలోను, తెలంగాణా రక్షణలను త్వరగా అమలు పరచటంలోను, ప్రజాభిప్రాయాన్ని సేకరించటంతో పాటు లూటీలు, దహనకాండను వ్యతిరేకంగా కార్మిక జగతిని సమీకరించాలని కూడా నిర్ణయించటం జరిగింది.

పర్యటన కార్యక్రమం

బెల్లంపల్లికి ఎ.ఐ.టి.యు.సి ప్రధానకార్యదర్శి యన్. సత్యనారాయణరెడ్డి; సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్‌లు ఈ నెల 8 వ తేదీన వెళ్ళారు. రామగుండం, గోదావరి ఖని ప్రాంతంలో కూడా పర్యటిస్తారు. 11 వతేదీ నాటికి కొత్తగూడెం చేరుకుని పాల్వంచ ప్రాంతంలో వారు పర్యటిస్తారు.

కొత్తగూడెం పర్యటన కార్యక్రమం అనంతరం శ్రీ సత్యనారాయణరెడ్డి 12 తేదీన ఖమ్మం, 15, 16 తేదీలలో వరంగల్ హనుమకొండలలో పర్యటిస్తారు.

డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ 13వ తేదికి రెల్లాండ చేరుకుంటారు. శ్రీ సత్యనారాయణ రెడ్డి. ఎ. ఐ. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ జె. సత్యనారాయణతో కలసి 19, 20 తేదీలలో గుంటూరులో పర్యటిస్తారు. తరువాత శ్రీ రెడ్డి 21వ తేదీన ఏలూరులో పర్యటిస్తారు.

ప్రస్తుతం రాజమండ్రిలో పర్యటిస్తున్న శ్రీ జె. సత్యనారాయణ పర్యటన అనంతరం అదోని, గుంతకల్‌లలో పర్యటిస్తారు.

తమ పర్యటన కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు బహిరంగ సభలలో కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

హెచ్చు తరగతి రైల్వే చార్జీలు పెంచే సంకల్పం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

రానున్న రైల్వేబడ్జెట్‌లో, మొదటి రెండు తరగతుల ప్రయాణీకుల టిక్కెట్ల రేట్లను ప్రభుత్వం పెంచుతుందని విశ్వసనీయంగా తెలుస్తోంది.

ప్రణాళికా సంఘం నూతన ప్రకారం రైల్వే శాఖ ఈ నిర్ణయం చేసింది. నాల్గవ ప్రణాళికలో రైల్వేలు తమ ఆదాయాన్ని కనీసం రు. 200 కోట్ల మేరకయినా పెంచుకోవాలని ప్రణాళికా సంఘం సూచించింది.

ఆదాయం అభివృద్ధికి రైల్వే శాఖకు రెండేరెండు మార్గాలున్నాయి. ఒకటి పొదుపు పాటించటం, రెండు రేట్లు పెంచటం.

ప్రస్తుత అంచనాల ప్రకారం నాల్గవ ప్రణాళికలో రైల్వేలు రు. 255 కోట్లు ఆదాయం తీయగలవు.

ఇలా వుండగా రైల్వేరవాణా ఛార్జీలరేట్లు గురించి సమగ్ర పునఃపరిశీలన జరగాలని ప్రణాళికా సంఘం సూచించింది. 1957 లో ఇటువంటి పరిశీలన జరిగింది.

మీటర్‌గేజ్ లైన్లను బ్రాడ్‌గేజ్‌గా మార్చే పథకం

2900 కిలోమీటర్ల మీటర్‌గేజ్ రైల్వే లైన్లను 175 కోట్ల వ్యయంతో బ్రాడ్‌గేజ్ లైన్లుగా మార్చే దీర్ఘకాలిక పథకాన్ని రైల్వే శాఖ రూపొందించింది.

కాని నాల్గవ ప్రణాళికలో ఈ పథకానికి కావలసిన రు. 108 కోట్లకు రు. 75 కోట్లు మాత్రమే లభ్యమయ్యే సూచనలు కన్పిస్తున్నాయి.

దేశం ఒక మూల నుంచి మరో మూల వరకు బ్రాడ్‌గేజ్ సంబంధాలు వుండాలని రైల్వే బోర్డు అభిప్రాయ పడుతున్నది. ఈ సందర్భంగా అనేక లైన్లలో సర్వేపని జరుగుతున్నది.

గుంతకల్ - బెంగుళూరు మధ్య లైను సర్వే జరిగే లైన్లలో ఒకటి.

(బ. పి. ఎ.)

రాష్ట్ర పరిస్థితిపై ప్రధానికి నివేదిక

శ్రీ బ్రహ్మానంద రెడ్డిచే

హైదరాబాద్, ఫిబ్రవరి 10

రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఆందోళన అనంతరం ప్రస్తుత పరిస్థితిని గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి తిరుపతిలో తెలియచేశానని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియచేశారు.

తిరుపతినుండి ఈరోజు ఉదయం ఇక్కడకువచ్చిన శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంత ఆర్థిక అభివృద్ధికి అవసరమయిన శ్రద్ధను చూపించవలసి వుంటుందని అన్నారు.

కృష్ణా, గోదావరి జలాల వివాద పరిష్కారానికి రెండు ఎత్తేక ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ డిమాండును ఆయన పునరుద్ఘాటించారు. కేంద్ర ఇరిగేషన్ మంత్రి కూడా యిదే అభిప్రాయంతో వున్నారని అన్నారు.

మిజో విద్రోహులచే

పాసింజర్ రైలు పేల్చివేసే యత్నం

రైలు బ్రిడ్జి,భద్రతాదళాలశిబిరం ధ్వంసం

ఇంఫాల్, ఫిబ్రవరి 9

ఇక్కడికి 40 మైళ్ళ దూరంలో వున్న దిమ్మాపూర్ - ఇంఫాల్ ప్రధాన రైల్వేమార్గంలో వున్న ఉక్కు వంతెనను గతరాత్రి మిజో. కుకి విద్రోహులు పేల్చివేశారు.

దీని సమీపంలో వున్న రక్షక దళాల క్యాంపునుకూడా డైనమైట్లతో పేల్చి వేసినట్లు నేడు అధికారయుతంగా తెలియ వచ్చింది. రంగపహరా స్టేషన్ సమీపంలో ప్యాసింజరు రైలును గతరాత్రి పేల్చివేసే యత్నం విఫలమైంది.

పేల్చివేయబడిన వంతెన పొడవు 30 అడుగులు వుంటుంది. రక్షకదళాల క్యాంపు కాంగ్‌పాకి పోలీసుస్టేషన్‌కు మూడు మైళ్ళ దూరంలో వుంటుంది. దాదాపు 400 మంది విద్రోహులు యింకా ఈ ప్రాంతంలో తిరగుతున్నట్లు వెల్లడైంది.

విద్రోహులు క్యాంపుదిశగా వస్తున్నట్లు తప్పుడుకాగానే క్యాంపులోవున్న సిబ్బంది బయటికి వచ్చారు. వెంటనే పెద్ద పేలుడు సంభవించింది. వెన్వెంటనే చీకటిలో విద్రోహులు అదృశ్యమయ్యారు.

పోలీసు ఉన్నతాధికారులు క్యాంపు స్థలానికి వచ్చి నేటి వేకువజామునే శుక్రవారం ద్వారా అమాకి తెలుసుకునే పని ప్రారంభించారు.

ఈ ప్రాంతమంతా కల్లోలిత ప్రాంతమని కొన్నిరోజుల క్రితం చీఫ్ కమిషనర్ ప్రకటించారు.

గత నాలుగు నెలల్లో జరిగిన ఘటనల్లో యిది చాలా పెద్దది.

కొండ ప్రాంతంలో జరుగుతున్న అరాచకం, బలహీనపడుతున్న శాంతి భద్రతలపై చర్చించేందుకు రేపు ఢిల్లీకి చీఫ్ కమిషనర్ బయలుదేరుతున్నారు.

నాగాలాండ్‌ను ఆనుకొవున్న మావో సబ్-డివిజన్‌లో చైనా శిక్షణ పొందిన విద్రోహులు తిరుగుతున్నారని వార్తలు అందిన తరువాత సర్దార్ కొండప్రాంతంలో యీ ఘటనలు జరిగాయి.

సర్దార్‌కొండ ప్రాంతంలోని గ్రామాల్లో బలవంతంగా డబ్బు, ఆహార దాన్యాలను గత కొద్దిరోజులుగా ఈ విద్రోహులు దడాలు చేస్తున్నారని వార్తలు అందుతున్నాయి.

రైలుబండిని పేల్చేయత్నం

రంగపహరా రైల్వే స్టేషన్ నుండి గౌహతి - తిన్‌సుకియ ప్యాసింజరు రైలు గతరాత్రి 11 30 గంటలకు వెళ్ళే సమయంలో ఈ స్టేషనుకు సమీపంలో పేలుడు సంభవించి రైల్వే లైను పూర్తిగా ధ్వంసమైపోయింది.

దిమ్మాపూర్ స్టేషన్‌కు రంగపహారా 8 మైళ్ళ దూరంలో వుంటుంది.

ఈ పేలుడువల్ల రైలు వన్నెండు గంటలు ఆస్టేషన్‌నుండి అలస్యంగా వెళ్ళింది. రైల్వేలైనును పరిశీలించే సెర్చ్ రైటుగల పైలేట్ యింజన్ ఈ స్థలంనుండి వెళ్ళిన ఒక నిమిషం తరువాత పేలుడు సంభవించింది.

1966 లో 100 మంది ప్రయాణీకుల మరణం

1966 లో లండింగ్-మారియాని సెక్షన్‌లో రాత్రి బండ్లలో మూడుసార్లు దాడులు జరిగి వంద మందికి పైగా ప్రయాణీకులు మరణించారు. అప్పటినుండి ఆ సెక్షన్‌లో రాత్రి బండ్లను ఈ రాష్ట్ర సరిహద్దు రైల్వేలు రద్దు చేశాయి.

ఇద్దరి అరెస్టు

గత శనివారం దిమ్మాపూర్-ఇంఫాల్ సెక్షన్‌లోని రైలు వంతెన పూర్వేవేరానే అలర్తనులపై యిద్దరిని అరెస్టు చేశారు.

ఈ ప్రాంతమంతటా నాయుడు బలగాలు గారింపు పర్యటన నాగుతున్నాయి.

అపర ఢిల్లీగా మారిన తిరుపతి

లోకసభ స్పీకర్ కుమారుని వివాహ సందర్భంగా

తిరుపతి, ఫిబ్రవరి 9

లోకసభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి కుమారుని వివాహానికి యిక్కడికి ప్రధాని, ఉపప్రధాని తొమ్మిది మంది కేంద్ర మంత్రులు రావడంతో తిరుపతి అపర ఢిల్లీగా మారిపోయింది.

ఈ వివాహానికి ముగ్గురు విదేశ రాష్ట్రాల గవర్నర్లు హాజరైనారు.

ఈ వివాహానికి హాజరైనవారిలో యింకా ఆంధ్రప్రదేశ్ మంత్రులు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప, కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ కామరాజు, ఆంధ్ర, తమిళనాడ్ కాంగ్రెస్ అధ్యక్షులు యింకా చాలా మంది వున్నారు.

భారతదేశంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రముఖుల విడిదికి రాష్ట్రప్రభుత్వం దేవస్థానం చేసిన ఏర్పాట్లు తిరుపతిపట్టణ చరిత్రలోనే అపూర్వమని స్థానిక ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

వివాహం

• లోకసభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి కుమారుడు డాక్టరు ఎన్. సుధీర్ వివాహం అనంతపురం జిల్లా ఎరిపత్తు లక్ష్మీపతి శ్రీ టి. రామచంద్రారెడ్డి కుమార్తె కుమారి లతతో నేడు యిక్కడ తిరువన్నూరులో జరిగింది.

ఈ వివాహానికి ఐదువేలమందిఅతిథులు వచ్చారు.

అయిల్ ఇండియా ప్రగతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

గడిచిన 10 ఏండ్ల కాలంలో "అయిల్ ఇండియా" సంస్థ సాధించిన ప్రగతి అసమానమైనదని శ్లాఘిస్తూ ఆ సంస్థ దశమ వార్షికోత్సవ సందర్భంగా సందేశాలు పంపుతూ రాష్ట్రపతి, ప్రధాన మంత్రులు శ్లాఘించారు.

1968 లో ఈ సంస్థ నూర్మతి, బరౌనీ, డిగ్బోయి నూనె శుద్ధి కర్మాగారాలకు 276. లక్షల టన్నుల ముడి నూనెను సప్లయి చేసింది.

ఈ సంస్థ 1959 లో భారతప్రభుత్వానికి, బర్మా అయిల్ కంపెనీకి సుదీర్ఘ ఒప్పందం క్రింద స్థాపింపబడింది. ఈ సంస్థకు రెండు ఎజెల

ఖమ్మంలో శాంతి కమిటీ ఏర్పాటు

జిల్లా కలెక్టరు ఆధ్వర్యాన

ఖమ్మం. ఫిబ్రవరి 10

ఖమ్మంజిల్లా కలెక్టర్ శ్రీ ప్రేమానాథ్ మాథూర్ అధ్వర్యాన ఈ నెల 7 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఖమ్మం పట్టణానికి చెందిన వివిధ రాజకీయపార్టీల నాయకులు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ తె. రామచంద్రారెడ్డి, శ్రీ ఆనందమ్యా సమావేశమయ్యారు.

పట్టణంలో సుస్థిరమైన శాంతిని నెలకొల్పేందుకుగాను మరియు ప్రజల్లో వ్యాపిస్తున్న పుకార్లను వ్యతిరేకిస్తూ, రక్షణ కావాలని కోరిన వారికి తగిన సహకారాన్నిస్తూ ప్రజల్లో భావసమైక్యతను పెంపొందించేందుకుగాను, పట్టణంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులలో శాంతి కమిటీ ఏర్పాటు గావించడం వల్ల సత్ఫలితాలు కలుగుతాయనే ఉద్దేశ్యంగానే తాని సమావేశాన్ని ఏర్పాటు చేసానని, అలాగే జిల్లాలోని వివిధ పట్టణాలలో ఏర్పాటు చేయబడుతున్నాయని జిల్లాకలెక్టర్ వివరించారు. శాంతి కమిటీ ఆవశ్యకతను గురించి వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివరించారు.

తరువాత కలెక్టర్ పర్సనల్ అసిస్టెంటు శ్రీ ఎ. సుబ్బయ్య పట్టి కన్వీనరుగా, శ్రీయుతులు అనంతరెడ్డి (కాంగ్రెసు). ముంబాయి నర్సింహారావు (కమ్యూనిస్టు). మంచికంటి రాంకిషన్‌రావు (మార్క్సిస్టు). జి యం. తిలక్ (జనసంఘం). డా॥ జి ఉపేంద్రరావు (పి. ఎస్. పి.). టి. కైలాస్‌నాథ్ (కాలేజి ప్రెసిడెంటు). వీరపల్లి నర్సింహారావు (వర్తక సంఘం). కె. కోటేశ్వరరావు (హోటల్ యజమాను లసంఘం). జనార్దనరెడ్డి (దార్ అస్సాసియేషన్), పి. బాబూరావు, డాక్టర్ అబ్దుల్ మజీద్, వీరుగాక యింకా పురపాలక సంఘాధ్యక్షులు, కౌనసిలర్లు. రాజ్యసభ, కౌనసిల్ మండలి సభ్యులు, జిల్లాపరిషత్ అధ్యక్షులు, వివిధ హైస్కూళ్ళకు చెందిన అధ్యక్షులు పలువురితో యీ కమిటి ఏర్పాటయింది.

(వి. వి.)

పాతగన్నవరంలో హర్తాళ్

అంబాజీపేట. ఫిబ్రవరి 10

కొత్తపేట తాలూకా ముంగండ హైస్కూలు విద్యార్థుల పిలుపు ననుసరించి, ఈనెల 7వ తేదీన ముంగండలోను, పాతగన్నవరంలోను సంపూర్ణ హర్తాళ్ జరిగింది.

పాతగన్నవరం సమితి కార్యాలయం తెరవబడిన కార్యక్రమాలేమీ జరుగలేదు. అందు గ్రామాల్లో సినిమా హాళ్ళలో ప్రదర్శనలు ఆపారు. గన్నవరంలో వి ద్యార్థులు తెలంగాణాలోని ఆంధ్రులకు రక్షణ కల్పించాలని నినాదాలిస్తూ సాయంత్రంజరిపిన ఊరేగింపులో బ్రహ్మానందరెడ్డి దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. పరిస్థితి ప్రశాంతంగానే వుంది.

బండార్లంకలో

అమలాపురం తాలూకా బండార్లంకలో స్థానిక విద్యార్థుల పిలుపు ననుసరించి ఈనెల 7 వ తేదీన హర్తాళ్ జరిగింది.

తెలంగాణాలోని ఆంధ్రులకు రక్షణ కల్పించాలి. అఖిలాంధ్ర పరిత్యాగి. బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం రాజీనామా చేయాలంటూ నినాదాలిస్తూ ఊరేగింపు జరిపి. బ్రహ్మానందరెడ్డి దిష్టిబొమ్మను తగలబెట్టారు. బస్సులు మామూలుగానే నడుస్తున్నాయి.

(ని. వి.)

విపరీతంగా పుస్త నిత్యావసర వస్తువుల ధరలు

ఒంగోలు పట్టణంలో

ఒంగోలు. ఫిబ్రవరి 10

కొత్తధాన్యం, పప్పు, ఇతర పప్పుదాన్యాలు మార్కెట్‌కు వస్తున్నప్పటికీ, ఒంగోలు పట్టణంలోమాత్రం ధరలు తగ్గలేదు.

ప్రక్కనే వున్న సంతనూతలపాడు, నిడమలూరు తదితర గ్రామాలలో బియ్యం వగైరా వస్తువుల ధరకంటే ఒంగోలులో చాలా ఎక్కువగా వున్నాయి.

ముఖ్యంగా కిలో 1కి రు 1.37 పైసలు కంటే తక్కువధరకు బియ్యందొరకడంలేదు. మంచి బియ్యం కావాలంటే 150 పైసలు నుండి 175 పైసలవరకు అమ్ముతున్నారు. అదే విధంగా పప్పుదాన్యాలు. కిరసనాయిలు ధరలు క్రమంగా పెంచి అమ్ముతున్నారు.

కిరసనాయిల్ టీడరు 65 పైసలు మొదలు 75 పైసల వరకు అమ్ముతున్నారు.

ఈ అధిక ధరలవల్ల పేద, మధ్య తరగతి ప్రజలు చాలా బాధలకు గురవుతున్నారు. వీటిగురించి అడిగే వారుగాని ధరలను అదుపులో పెట్టే ప్రయత్నం చేసే వారుగానిలేరు. అధికారులు తగిన చర్యలు తీసుకోనిచో ఆందోళన తప్పదనిపిస్తుంది.

(వి.వి.)

రంగాచార్యులు కుటుంబానికి సాయం

ఏలూరు. ఫిబ్రవరి 8

తెలంగాణా ఉద్యమం సందర్భంగా నల్గొండలో జరిగిన దహనమైన తిరుమలాచార్య సర్వేయర్ శ్రీ ఎస్.వి. రంగాచార్యుల కుటుంబానికి ఇరవైవేలుగా ధనసహాయం చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వం, లాండ్‌రికార్డ్సు ఎస్.జి.ఓ. సంఘం ఎలాక ప్రకటనలో. పాలకులను, రాజీనామా చేయవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

'జాతీయ సమగ్రతా భావం పెంపొందించుకోవాలి'

ఉప రాష్ట్రపతి విజ్ఞప్తి

త్రిచూర్, ఫిబ్రవరి 8

స్వతంత్ర భారతదేశంలో నీతి, నిజాయితీ, క్రమశిక్షణ మృగ్యమై పోయాయని భారత ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి. నేడిక్కడ పేర్కొన్నారు.

గాంధీ సిద్ధాంతాల్లో ప్రజలకు విశ్వాసం లేకపోవడంవల్లనే దేశంలో అటువంటి పరిస్థితి ఏర్పడిందని త్రిచూర్ మునిసిపాలిటీ నేటి ఉదయం చేసిన పౌరసన్మానంలో మాట్లాడుతూ గిరి చెప్పారు.

ఒకరోజు యిక్కడి గడిపేందుకు గిరి నేటి ఉదయం యిక్కడికి వచ్చారు.

త్రిచూర్ రైల్వే స్టేషన్‌కు అయన రాగానే. ఘనస్వాగతం యిచ్చారు.

దేశంలో పైమనస్యాలకు, హింసాకర్యలకు, తగవులకు, ప్రజలు స్వస్తిచెప్పి, జాతీయ సమగ్ర భావాన్ని పెంపొందించుకోవాలని, ఆదిశగా దేశాభ్యుదయ మార్గమనీ అయన ఉద్గరించారు.

వరంగల్ పట్టణంలో జేబుదొంగల బెడద

వరంగల్, ఫిబ్రవరి 10

వరంగల్ జిల్లా వ్యవసాయ కార్మికసంఘ ఉపాధ్యక్షులు శ్రీ అమ్మీర టూక్యా ఇలా ప్రకటిస్తున్నారు:

గతనెల 28 వ తేదీన వరంగల్ పట్టణంలో లక్ష్మీటాకీస్ ఎదురుగా గల బిల్డింగ్ కాలుతున్న సమయంలో చూచివస్తుండగా నా వెం శ్రీ ప్రేమ్‌సందర్‌కూడా వున్నారు. మేము తిరిగి వాణ్ణి ఆఫీసువైపు వస్తుండగా అదగురు జేబుదొంగల ముఠా మమ్ములను "ఆంధ్రవాండ్లు" అంటూ విపరీతంగా కొట్టినా హంగామా చేశారు. డబ్బులకోసం జేబులు వెతికారు.

ఇంతలో మాకు పరిచయమున్న శ్రీయుతులు లక్ష్మయ్య, కిష్టయ్యలు ఈ జేబుదొంగల ముఠానుండి విడిపించి సురక్షితంగా పోలీ ఆఫీసుకు చేర్చారు.

"తెలంగాణా హక్కుల రక్షణ" పేర ఇలాంటి దుండగులు నడిరోడ్లపైనివిచ్చలవిడిగా విహరిస్తున్నారు. అరాచకత శిష్టులదౌర్జన్యకాండ మితిమీరుతున్నది. కాబట్టి వెంటనే ప్రభుత్వం పూనుకొని యిలాంటి సంఘవిద్రోహులు అట కట్టించుటకు తగినచర్యలు చేపట్టవలసి వస్తుందని, గ్రామీణ ప్రాంతాలనుండి వచ్చే జనానికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఖమ్మంజిల్లా వార్తలు

కల్లూరు పంచాయతీ సమితి బడ్జెట్ వివరాలు

ఖమ్మం, ఫిబ్రవరి 10

ఖమ్మంజిల్లా కల్లూరు పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం డిసెంబరు 31 తేదీన సమితి అధ్యక్షులు శ్రీ రంగారెడ్డి అధ్యక్షతన జరిగింది. వి. డి. వో శ్రీ గులాం సందాని 1968.69 సంవత్సరము అదాయ,వ్యయాలను 1969.70 బడ్జెటు అంచనాలను ప్రవేశపెట్టారు.

1968-69సంవత్సరంఅదాయం 22 లక్షల 97 వేలు, ఖర్చు 22 లక్షల 81 వేలుపుండగా 1969-70 సంవత్సరం అంచనా ప్రకారం ఆదాయం18 లక్షల 40వేలు, ఖర్చు 18 లక్షల 20 వేలు వుంటుందని తెలియజేశారు.

1969 - 70 ఖర్చులలో ప్రాథమిక విద్యకు 5 లక్షల 50 వేలులే. సమాజాభివృద్ధి పథకం క్రింద 2 లక్షల 4 వేలు, గ్రామీణ నీటి సప్లయి 2లక్షల 12 వేలు, సాంఘిక సంక్షేమం ఒకలక్ష 45 వేలు. గ్రామీణ ప్రజా సంక్షేమం క్రింద లక్ష 5 వేలు. మైనరు ఇరిగేషన్ క్రింద 70 వేలు. వార్తాసంబంధాలక్రింద 66 వేలు. ప్రజారోగ్యానికి 52 వేలు కేటాయించారు.

ఏరవోలు గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా

ఖమ్మం ఘాతనభా ద్యాంపనుంచి వీరవోలు గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరాకొరకు 1 లక్ష రూపాయాల చెక్కును జిల్లా కలెక్టరు శ్రీ ప్రేమరాజ్ మాథూర్ ఎలక్ట్రికల్ సిటీకార్పొరేషన్ ఇంజనీర్‌కు యిచ్చారు

ఈ ద్యాంపు తరపున ఏరియా డవలప్‌మెంటు స్కీముక్రింద బురహాన్‌పురం, గిట్టదనింగారం, సీతంపేట, పెదగోపతి గ్రామాల రైతులకు ఎలక్ట్రిక్ మోటార్లు రుణాలుగా యిచ్చారు.

కోదుమూరులో హైబ్రిడ్ జొన్న అధిక దిగుమతి

ఖమ్మం జిల్లా కోదుమూరు గ్రామ పంచాయితీ సర్పంచ్ శ్రీ రాయల వీరయ్య తన దాచిక్రింద వున్న 29 గుంటల నల్లరేగడి భూమిలో హైబ్రీడ్ జొన్నసేని 29. బస్తాల చొప్పున దిగుబడిచేశారు.

ఆళ్ళపాడులో

మధిర తాలూకా ఆళ్ళపాడు గ్రామానికి చెందిన శ్రీ బోదేపూడి వెంకయ్య ఒక యకరం పిట్టభూమిలో హైబ్రీడ్‌జొన్నసేని 25బస్తాల 12 కేజీలు పండించారు. (వి. వి.)

చిత్తూరులో కూచిపూడి నృత్య ప్రదర్శన

చిత్తూరు. ఫిబ్రవరి 10

స్థానిక శ్రీరామ విలాస సభా భవనంలో చిత్తూరు అర్టు లవర్స్ యూనియన్ వారిచే కుమారి సత్యప్రేమ నృత్యప్రదర్శన నిర్వహింపబడింది.

ఈ శాస్త్రీయమైన సాంస్కృతిక కార్యక్రమం ఆంధ్రుల నాట్యకళా నైపుణ్యాన్ని. కళాభి వివేశనమును, అడుగడుగునా మన విశిష్ట సాంప్రదాయాన్ని వ్యక్తం చేసింది.

కూచిపూడి నృత్యంలోనేగాక - భరత నాట్యంలోను, ప్రావీణ్యాన్ని సంపాదించిన సత్యప్రేమ ప్రదర్శనాన్ని చూచి ప్రేక్షకులు కార్యక్రమానంతరం ఆ మెను అభినందించారు.

ఈమె శ్రీ కోరాడ నరసింహారావు శిష్యురాలు... దెంగుమూరు శ్రీ బి, ఎన్. దాసు నాయుడుగారి కుమార్తె. ఈమె నాట్యానికి మధురమైన గానాన్ని జోడించినది పూడ తిరుపతి పద్మావతి కళాశాల విద్యార్థినియైన కుమారి శరావతి ఈమె చెల్లెలుగావడం. గొప్ప విశేషం.

అభినందన సభ

తర్వాత జరిగిన అభినందన సమావేశానికి యూనియన్ అధ్యక్షులు శ్రీ అర్. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి కుమారి శ్రీ వి. రఘునాథ రెడ్డి కూచిపూడి నృత్యంలోని గొప్పదనాన్ని వివరించి, సత్యప్రేమ ప్రదర్శనలోని విశేషాంశాలను కొనియాడారు. శ్రీ ముంగర శంకరరాజు తదితరులు, నాట్యంచేసిన సత్యప్రేమను, పాటలు పాడిన శరావతిని అభినందించారు. సభాధ్యక్షులు శ్రీ అర్. శ్రీనివాసరావు సత్యప్రేమ సహకారజీవితచిత్రహారాన్ని బహూకరించారు. జిల్లా రిజిస్ట్రారు సారధ్యసంఘం తరపున శ్రీ కె. రామకృష్ణ ప్రసంగిస్తూ 'కూచిపూడి' మన సంస్కృతికి ప్రతిబింబంగా ఒక విశిష్టతను సంపాదించ గలదని చెబుతూ రజతపతకాన్ని బహూకరించారు.

దామెర్ల రామారావు వర్ధంత్యుత్సవం

రాజమండ్రి, ఫిబ్రవరి 10

సుప్రసిద్ధ ఆంధ్ర చిత్రకారులు స్వర్గీయ దామెర్ల రామారావు వర్ధంత్యుత్సవ సందర్భంగా నేటి సాయంత్రం దామెర్ల రామారావు మెమోరియల్ ఆర్టుగ్యాలరీ. అండ్ స్కూలులో స్థానిక ప్రముఖ్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఎస్. ఎన్. మూర్తి అధ్యక్షతన సభ జరిగింది.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లలిత కళా ఎకాడమీవారి ఆర్థిక సహాయంతో అఖిలభారత కళా ప్రదర్శనంకూడా ఏర్పాటు చేయబడింది.

శ్రీ ఎ. ఎస్. ఎన్. మూర్తి ప్రసంగిస్తూ, మానవునికి భౌతిక అనుభవాన్ని మించి మానసికానందం కూడా చాలా అవసరమని, లలిత కళలు ముఖ్యంగా చిత్రకళ మానవునికి అటువంటి మానసికానందాన్ని చేకూర్చగలదని అన్నారు.

అర్టుగ్యాలరీ, స్కూలు కమిటీ అధ్యక్షులు శ్రీ దామెర్ల రామారావు కార్యదర్శి నివేదికను సమర్పిస్తూ చిత్రకళాశాల అభివృద్ధిని వివరిస్తూ గత 44 సంవత్సరాలుగా నడుస్తున్న ఈ రామారావు ఆర్టు గ్యాలరీని ప్రభుత్వం తీసుకోదోతున్నందున అర్టు స్కూలునకు వేరే భవనం అవసరమని అన్నారు.

శ్రీ దామెర్ల వెంకట్రావు తమ సోదరుడు స్వర్గీయ రామారావుకు చిత్రకళానివేశంలో దాటు సంగీతంపై కల మోజును గురించి వివరించారు.

చిత్రకళా ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేసిన శ్రీ వెంకటరంగయ్య స్వర్గీయ రామారావు సృజించినన్నిత్రాలు కేవలం కళాఖండాలు మాత్రమేకాక భారతీయ నిజసంస్కృతిని ప్రతిబింబించేవిగా వున్నాయని అన్నారు.

రాజ్యలక్ష్మి మహిళాకళాశాల స్పెషల్ ఆఫీసర్ కుమారి కె. రుక్మిణి చిత్రకళా ప్రదర్శనలో పాల్గొని విజేతలైన వారికి బహుమతి ప్రదానం చేశారు.

"గార్డెన్" అన్న చిత్రాన్ని రచించిన శ్రీ వి. అప్పారావుకు ప్రథమ బహుమతిగాను. 200/ నగదును. మోడరన్ శైలిలో "పేషధారి" అనే చిత్రాన్ని రచించిన శ్రీ నరేంద్రరాయికి ప్రథమ బహుమతి రు. 100/-లు సమర్పించారు.

జోర్హాట్‌లో సోవియట్ చలన చిత్రోత్సవప్రారంభం

జోర్హాట్. ఫిబ్రవరి 8

నిన్నసాయంత్రం యిక్కడి థారట్‌లో సోవియట్ రాయబారి ఎన్.ఎం. పేగోవ్ సోవియట్ చలనచిత్రఉత్సవాన్ని ప్రారంభించాడు

సోవియట్ యూనియన్‌ను గురించితెలుసుకోడానికి భారత ప్రజలకు సోవియట్ చలనచిత్రాలు సరియైన సాధనాలని ఆయన చెప్పాడు.

భారత చలన చిత్రాలకు సోవియట్ యూనియన్‌లో మంచి ఆదరణ కలదనికూడా చెప్పారు.

పెగోవ్, ఆయన సహచరులు కజిరంగా మ్యూజియంలోని అడవి జంతువులను నేటి ఉదయం చూశారు.

ప్రజా సేవకుడు, కళాకారుడు డాక్టర్ రాజారావు

ఆయన అడుగు జాడల్లో నడచి, కళాభివృద్ధికి కృషి చేయాలని రాజమండ్రిసభలో విజ్ఞప్తి

రాజమండ్రి. ఫిబ్రవరి 10

వృత్తి రీత్యా డాక్టరయినా, కౌన్సిలర్‌గా ప్రజాసేవచేసి, నాటక కళ నుద్దరించిన కళాకారుడు డా. గరికపాటి రాజారావు ఎల్లప్పుడు చిరస్మరణీయులేనని, ఆయన అడుగుజాడల్లో నడచి కళాభివృద్ధికి పాటు పడాల్సిందిగా రాజమండ్రిలో డా. రాజారావు జయంత్యుత్సవం సందర్భంగా శ్రీ పోతుల వీరభద్రరావు కళాకారులకు విజ్ఞప్తి చేశారు.

కుమారి ప్రొడక్షన్స్ రాజమండ్రి వారు హోటల్ అప్సర్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో ఈ నెల 5 వ తేదీన యీ సభను ఏర్పాటు చేశారు. శ్రీ మేడూరి వీరవెంకన్న సభకు అధ్యక్షత వహించారు.

సభను ప్రారంభిస్తూ పట్టణ మునిసిపల్ చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు యింకా యిలా అన్నారు.

డా॥ రాజారావు నటుల్నెందరినో తయారు చేసి, ప్రజల్లోకి నాటక కళను తీసుకు వెళ్ళవచ్చని రుజువుచేశారు. ప్రతిచిన్నవిషయాన్ని నాటక ప్రదర్శనల్లోకూడా తరచి, తరచి, విమర్శా ధ్యానంతో ప్రతిఅంశాన్ని నాటకాను సరణమునయన ఎన్నో మెలుకువలు వరిశీలించి మంచినాటకలు తయారు చేశారన్నారు.

ముందుగా, లక్ష్మీవారపేజర్ డా॥ రాజారావు నివసించిన యింటివద్దనుండి అయన నిలువెత్తు చిత్రపటాన్ని వూరేగిస్తూ సభాస్థలికి తీసుకొచ్చారు. వూరేగింపులో పట్టణంలోని కళాకారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

సభాధ్యక్షులు మాట్లాడిన అనంతరం, డా॥ రాజారావు ప్రతిభను ప్రస్తుతిస్తూ పలువురు పంపిన సందేశాలు చదువబడ్డాయి.

సినీ దర్శకులు. నిర్మాత శ్రీ బి. ఎన్ రెడ్డి. శ్రీయుతులు పేకేటి శివరామ్. నాగేశ్వరరావు. రావు గోపాలరావు, కుమార్‌రాజా. సంపత్ కుమార్. వి. చిన్నారావు.కాంక్షశ్రీ. మిక్కిలినేని. గొల్లపూడి మారుతీరావు, కనకారావు. కాపుకంటి రమణారావు. తదితరులు సందేశాలు పంపారు.

రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు శ్రీ కోపూరు నాగిరెడ్డి. రాజారావు చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ, నటులకు వ్యక్తిత్వాన్ని యిచ్చి, ప్రతివ్యక్తి తాను ఏరంగంలో పనిచేస్తున్నాడో ఆ పనిలో నేనాభావాన్ని కల్గించిన మహానుభావుడు రాజారావని కొనియాడారు.

శ్రీ ఏ సి. వై. రెడ్డి డా॥ రాజారావు చిత్ర పటానికి పూజనిరాజనా లిచ్చారు.

తర్వాత పలు వైజ్ఞానిక ప్రదర్శన లివ్వబడ్డాయి. శ్రీ రామనా వందన సమర్పణ చేశారు.

పెకింగ్ ఎత్తుగడలు

4 వ పేజీ తరువాయి

జరగకుండా అటంకపరచే శత్రువర్గాలకు వంతపాడుతున్నమాట చైనా అదేశాల ననుసరించి అల్బేనియా దౌత్యోద్యోగులు బహిష్కార్య నమితిలోని కొన్ని అరబ్ ప్రతినిధివర్గాలను కలుసుకుని వారు పెకింగ్ సలహాలను పాటించక పోయినట్లయితే చైనా అరబ్ వ్యతిరేక వైఖరి తీసుకుంటుందనీ, తత్ఫలితంగా అరబ్ దేశాల్లో ఆంతరంగిక కల్లోలాలు చెలరేగవచ్చుననీ బెదిరించారని బీబీసీవత్రిక 'అల్-షాబ్' వ్రాసింది.

ఇంత వికటమైన పద్ధతిలో అరబ్బులను దుర్వ్యవహారాలేయ ప్రయత్నించడంలో చైనా నాయకులు పట్టి మాటలకు ఎరిమితంకాలేదు అరబ్ దేశాల్లో ఉండే అనేక రకాల ఉగ్రవాద వర్గాలకూ, పేర్పాటు వర్గాలకూ ప్రోత్సాహ మివ్వటమే కాక ఆయుధాలను కూడా సమకూర్చి చేశారు.

అంతకన్నా మరో విశేషం, గత ఏప్రిల్ నెలలో పెకింగు ఇజ్రాయిలు దేశాల మధ్య రహస్యంగా జరిగిన వ్యాపార లావాదేవీలు మొదటి మారుగా ప్రచురింపబడ్డాయి. "అరబ్బులకు ఇది చెన్నుపోటు" అని లెబనాన్ పత్రిక 'అల్‌హదాఫ్' విమర్శించింది. ఇది అబద్ధమని ప్రకటించడానికి కెయిరోలో వున్న చైనా రాయబార కార్యాలయానికి మూడు నెలలు పట్టింది. ఈ ప్రకటనను అరబ్ ప్రజలు నమ్మ లేదు కూడా. లెబనాన్ పత్రికలు ఇజ్రాయెల్ చైనాల మధ్య వ్యాపార సంబంధాలింకా కొనసాగుతూనే ఉన్నాయని వ్రాస్తున్నవి. గడచిన అక్టోబరులో 'అల్-షాబ్' చైనా ఇజ్రాయిలుకు మిలిటరీ పరికరములకుసయోగించే వస్తువులనుకూడా పంపుతున్నదని వ్రాసింది.

పెకింగు రెండునాల్కల వైఖరి దానికి సహజంకూడా. అనేక అంతర్జాతీయ సమస్యలమీద పెకింగు ఇజ్రాయిలీల వైఖరులు ఒకటిగానే ఉంటున్నాయి. ఉదాహరణకు అణ్వాయుధ వ్యతిరేక సందిలాంటి ముఖ్యమైన సమస్యమీదయితే పెకింగు అసంధిని వ్యతిరేకించి అటం, హైడ్రోజన్ బాంబులను తయారు చేస్తున్నది.

ఇజ్రాయెలు అసంధిని బహిరంగంగా వ్యతిరేకించలేదు. అసంధి పత్రంమీద సంతకిమా పెట్టలేదు. కాని రహస్యంగా అణ్వాయుధాల తయారు చేసే తీవ్ర ప్రయత్నంలో ఉందని త్వరలో తయారు చేస్తుందని న్యూయార్క్ రేడియో ప్రకటిస్తూఉంది.

అందువల్లనే అరబ్ దేశాలకూ సోవియట్టూ, ఇతర సోషలిస్టు దేశాలకూ మధ్య స్పర్థను సృష్టించడానికి పెకింగు చేసే ప్రయత్నాలన్నీ ఇజ్రాయెలుకు అహ్లాదకరంగా ఉంటాయి. మావోయిస్టులు కూడా సోవియట్ వ్యతిరేకులందరితోనూ, ముఖ్యంగా

లారీతో సహా బొగ్గు స్వాధీనం

అచ్చంపేట తాలూకాలో ఫ్లయింగ్ స్క్వాడ్‌చే; అటవీ సంపదను ధ్వంసం చేసిన పెత్తందార్ల పరారీ

సిద్ధాపురం. ఫిబ్రవరి 10

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేటతాలూకా సిద్ధాపురం, మన్నెవారుపల్లి గ్రామాల పెత్తందార్లు అటవిక సంపదను నాశనంచేస్తున్న విషయమై పరిశీలనకు ఫ్లయింగ్‌స్క్వాడ్ పంపబడిన విషయం పాఠకులకు విదితమే.

ఈవిషయమై సిద్ధాపురం. మన్నెవారుపల్లి గ్రామాల పెత్తందార్లు వడేలు పుల్లారెడ్డి, మందా వెంకటరెడ్డి (మాజీ వడేలు). బంజరు సంపు నాయకుడు దేవులు, భిక్షా. జోక్యా, జోన్య. పేర్య. పరుశురాములు, తదితరులు. కలవ, బట్టీ బొగ్గు నింపిన లారీ వదిలి, పరారయ్యారని. హైదరాబాద్ ఫారెస్టు అధికారులు లారీతో సహా బొగ్గును ఈనెల 2 వ తేదీ స్వాధీనం చేసుకున్నారని మహబూబ్ నగర్ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడు శ్రీ ఎస్. ఎం. జహంగీర్ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు.

సిద్ధాపురం మన్నెవారుపల్లి గ్రామాలలో పుల్ల ఫారెస్టు గాడ్డులకు ఫారెస్టర్లకు లంచాలు యిచ్చి, రిజర్వు ఫారెస్టును ధ్వంసం చేసి సిద్ధాపురం గ్రామం పెద్దాపురం ఏరియాలో రెండు చేర్చిన బొగ్గు బట్టీలు. 5 నిండుగానాలాగిన బొగ్గు బట్టీలు, రెండు తోడిన బొగ్గు బట్టీలు, ఒకబట్టి కట్టె(ఫేస)వున్నాయి మొత్తం 'పది బట్టీ'ల అడవినరుపడ తమ ఏజంట్లుద్వారా పై పెత్తందార్లుకొట్టించారు.

మన్నెవారుపల్లి

చెంచుగుండ్ల చెల్లెయ్య రెండు కాలితోడిన బట్టీలు, 3 కాలుతున్న బట్టీలు, 3 కట్టెలు పేర్చిన బట్టీలు. 1 బొగ్గు నిండుగావున్న బట్టీ మొత్తం తొమ్మిది. ఈ విధంగా సిద్ధాపురం, మన్నెవారుపల్లి గ్రామాలలో అడవి కల్పను ధ్వంసం చేసి 19 బట్టీలు పెట్టారు ఈ బట్టీలు హైదరాబాద్ ఫారెస్టు అధికార్లయిన శ్రీ వి. వెంకటేశ్వరరావు ఎ. సత్యనారాయణరావు. (రేంజర్). ఎస్ ఉస్మాన్ కాజీ (ఫారెస్టర్). (ఫ్లయింగ్ స్క్వాడ్), స్వాధీనపర్చుకున్నారు:

ఈనెల 25 వ తేదీ ఉదయం 8 గంటలకు, పోరెవల్లి గేటువద్దబొగ్గు నింపిన లారీ వుంది. పకీరప్ప అనేవ్యక్తిలారీలో వున్నాడు. ఆ లారీని నేను. ఎస్. రామాదారి, పి. ఎల్లారెడ్డి, పి. బల్‌రాం (కమ్యూనిస్టు నాయకులు) పైఫారెస్టు అధికారులకు చూపించాం. లారీకి తనకు ఏలాంటి సంబంధంలేదని. తాను ప్రభుత్వ ఉద్యోగినని పకీరప్ప వాజ్మూలం ఇచ్చాడు. లారీ డ్రైవర్‌తో జిల్లా ఫారెస్టు అధికారి వాజ్మూలం తీసుకోగా, పకీరప్ప ప్రభుత్వ ఉద్యోగికాదని. యీ లారీ అతని స్వాధీనంలోనే ఉంటుందని మన్నెవారిపల్లిబొగ్గునింపడానికిలంబాడీలాండ్ వద్ద రు300కిరాయి మాట్లాడినాడని, వాజ్మూలం ఇచ్చాడు. లారీని దేవరకొండ రేంజికి పెట్టాము. సిద్ధాపురం మన్నెవారుపల్లి ఫారెస్టు గాడ్డులను, హరిజనుల తొలగించుటకు. వట్టి పిండ్లంగా అడవివిధ్వంసంచేసి బట్టీలు కాల్చిన వడేలు పుల్లారెడ్డి, వెంకటరెడ్డి, దేవులనాయక్, జేర్యా, వగైరా గుండాంపై 40 వేల రూపాయలు విలువగల కలపను ధ్వంసంచేసినందున ఆ సొమ్మును వసూలుచేస్తూ అడవిని దొంగిలించకుండా తగిన బందోబస్తు చెయ్యాలని, తాలూకా కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వ అధికార్లకు, విజ్ఞప్తి చేస్తుంది.

కాళహస్తి దేవస్థానం ట్రస్టు బోర్డు నిర్మాణం

కాళహస్తి ఫిబ్రవరి 10

శ్రీ కాళహస్తీశ్వర దేవస్థానం ట్రస్టు బోర్డును 10 సంవత్సరాల అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఏర్పాటుచేసింది. ఈ దేవాలయానికి ఒక స్కీము ప్రతిపాదించగా అందులోని ఆలయ అర్చకులు తమకు పాలనా విభాగములో స్థానం వుండాలనియు, ట్రస్టు బోర్డులో సభ్యత్వము ఇప్పించవలెననియు చిత్తూరు సబ్‌జడ్జికోర్టులో కేసు దాఖలు చేసిన కారణంగా యింత ఆలస్యం జరిగిందని తెలియుచున్నది. కొత్త చట్టము మేరకు యిప్పటికి, యీ కమిటి నియమింపబడిందని తెలియుచున్నది.

శ్రీయుతులు సి. చెంచు వెంకట కృష్ణారెడ్డి, పుల్లారెడ్డి (ఖండ్రిక), బి.జి. సుబ్బారెడ్డి (ఉరందూరు) కోనేటి భక్తవత్సలయ్య (కాళహస్తి). అరుణాచలంశెట్టియార్ (తండాపూరు జిల్లా), బాలకృష్ణయ్య. వి. గోపాలకృష్ణయాచేంద్ర (రాజా అప్ వెంకటగిరి). టి. సుబ్బారెడ్డి. పి. యాగయ్య (కాళహస్తి). వి. యం. పాండురంగం మొదలియార్ (నగరి).లు సభ్యులుగా యీ బోర్డు ఏర్పాటుచేయుండినట్లు తెలుస్తున్నది.

తిరుపతి దేవస్థానం సహకార స్టోర్సు సిబ్బందికి బోనసు 20 శాతం యిచ్చేందుకు నిర్ణయం

తిరుపతి, ఫిబ్రవరి 10

తిరుపతి తిరుమల దేవస్థానపు కో ఆపరేటివ్ స్టోర్సు సర్వసభ్య సమావేశం ఈ నెల 10 వ తేదీన జరిగింది.

ఎగ్జిక్యూటివ్ అధికారి అధ్యక్షతన 1965.66 ఆడిట్ రిపోర్టు ఆమోదింపబడింది.

సభ్యుల కొనుగోలుపై నూటికి 1 రూ. రిబేటు. షేర్లధనంపై 6¼ శాతం డివిడెండు, సిబ్బందికి జీతంపై 20 శాతం బోనసును యివ్వటానికి యీసమావేశం నిర్ణయించింది

చింతలూరులో ఈనెల 12 నుండి

వెంకటేశ్వర ఆయుర్వేద నిలయం కార్మికుల సమ్మె

మేనేజిమెంటు మొండివైఖరికి నిరసనగా

చింతలూరు, ఫిబ్రవరి 10

తూర్పు గోదావరి జిల్లా, రామచంద్రపురం తాలూకా చింతలూరులోని వెంకటేశ్వర ఆయుర్వేద నిలయం మేనేజిమెంటు తన మొండివైఖరిని ప్రదర్శిస్తూ, కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించనందున ఈ నెల 12వ తేదీనుండి సమ్మె చేయుటకై కార్మికులు నిర్ణయించారు.

ఈ కార్మికుల న్యాయమైన కోర్కెలను తయారు చేయునపుడుగాని, ద్రావకములు తయారుచేయునపుడుగాని వాటినుండి రక్షణగా ముఖానికి తొడుగులు, కాళ్ళకు చెప్పులు, పనిలోనికి ప్రత్యేక దుస్తులుగాని కనీసం చేతులు కడుగుకునేందుకు సూనె, సబ్బులుకూడా యివ్వటంలేదు.

పైగా ఈమధ్య 14 మందికి 55 సంవత్సరాల వయస్సు మించిపోయిందని పని నుండి తొలగిపోవాలంటూ ఒకనెల నోటీసులు జారీచేయుటం జరిగింది. కొత్తసిబంధనలు సృష్టించి పనివారిని బయటకు నెట్టాలని చూస్తున్నాడు.

ఈ పనులన్నీ మేనేజిమెంటుకు తెలియజేస్తూ వాటిని పరిష్కరించమని యూనియన్ కోరడం జరిగింది, కానీ వాటిని తిరస్కరిస్తూ తమమీదపడ్డ మాట్లాడటానికి ఈ నెల 12 వ తేదీన కల్పుకోమనియూనియన్‌కు వ్రాయటం జరిగింది. యూనియన్ ప్రతినిధులు కల్పుకొనారు, కార్మికుల న్యాయమైన కోర్కెలను మేనేజిమెంటు అంగీకరించలేదు.

ఈ పరిస్థితులలో తమ న్యాయమైన కోర్కెలను సాధించుకోవటానికి సమ్మెతప్ప మరో మార్గంలేక ఫిబ

విశాలాంధ్ర

1969, ఫిబ్రవరి 11 మంగళవారం

కాంగ్రెసు దత్తపుత్రులు శివసేన దుండగాలు

బొంబాయి నగరంలో శివసేన దుండగులు అనేకచోట్ల లూటీలు, గృహదహనాలు చేశారు. బస్సులను, రైల్వేస్టేషన్లను, పాల కేంద్రాలనుసైతం దగ్ధం చేశారు. కొన్ని పోలీసు స్టేషన్లపైకి దాడి వెడలారు. ప్రాంతీయ రైళ్ళను, బస్సు, విమాన సర్వీసులను రద్దుచేయక తప్పలేదు.

పోలీసులు 170 సార్లు తుపాకులు కాల్చారనీ, భాష్పవాయు ప్రయోగాలు, లాఠీచార్జీలు జరిగాయనీ, పదిమంది మరణాలు, అనేక మందికి గాయాలు సంభవించాయనీ ప్రభుత్వ ప్రకటనలే తెలుపుతున్నాయి. శివసేన నాయకుడు బాల్‌ఠాకరేను మున్సిపల్ కౌన్సిలర్ మనోహర జోషిని డిప్టెయిన్ చేశారని, 900 పైగా అరెస్టులు జరిగాయనీ తెలుస్తున్నది. నిషేధపు ఉత్తర్వులను ధిక్కరించగలమని శివసేన బాధ్యులు సవాలుచేస్తున్నారు. పరిస్థితి యింకా ఉద్రిక్తంగానే వుందని పోలీసు కమిషనరు ప్రకటించాడు.

అరాచక శక్తులను అణచివేస్తామనీ, దౌర్జన్యకాండను అదుపు చేయడంలో సహకరించాలనీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. నాల్గవ జనరల్ ఎన్నికలసమయంలో కృష్ణమీనన్ ఓటమియే లక్ష్యంగా శివసేనను స్థాపించిన దుష్టశక్తులను నిజానికి కాంగ్రెసు నాయకత్వమే ప్రోత్సహించింది. ఎస్. కె. పాటిల్ ప్రత్యక్ష తోడ్పాటు, హోంమంత్రి చావన్ ప్రోద్బలంతోనే శివసేన ఆవిర్భవించింది. ఎన్నికల సమయంలో దక్షిణాదికి చెందిన కేరళ, తమిళ, తెలుగు ప్రజలపై అఘాయిత్యాలు, లూటీలు గృహదహనాలు జరుగుతుంటే మహారాష్ట్ర మంత్రివర్గం నిమ్మకు నీరెత్తిన చందంగా ఉపేక్ష వహించింది.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి నేడు చేస్తున్న విజ్ఞప్తి, తోటకూర దొంగతనంనాడే బుద్ధిచెప్పితే కొడుకు దొంగగా శిక్షించబడే దుర్గతి సంభవించేది కాదన్న తల్లి ఆవేదన సామెతను గుర్తు చేస్తున్నది. ఇపుడైనా శివసేన దుండగాలను నిర్దాక్షిణ్యంగా అణచివేస్తేనే తప్ప, తమిళ, కేరళ ప్రజలకు సంపూర్ణ రక్షణ కలుగుచున్నదని మహారాష్ట్ర ప్రభుత్వ నిజాయితీ నిరూపితమవుతుంది.

బొంబాయి నగరంలో ప్రస్తుత దుండగాలు ప్రారంభమయ్యేముందు మైసూరు-మహారాష్ట్ర సరిహద్దుసమస్య తేలేవరకు కేంద్ర, మంత్రులను బొంబాయి నగరంలోకి రానివ్వమని శివసేన నాయకత్వం సవాలుచేసింది. ఉప ప్రధానిమురార్జీ విమానాశ్రయం నుండి వచ్చే దారిలోనే దుండగాలు ప్రారంభమై నగరమంతా వ్యాపించాయి.

శివసేన దౌష్ట్యాన్ని అణచేందుకు ముందుగానే బొంబాయిలో ప్రభుత్వం ఎందుకు కట్టుదిట్టాలు చేయలేదో బోధపడదు. శివసేన బోధించే ప్రాంతీయ అహంకారం తమకు లాభకారిగానే ఉంటుందని ఆశించిందా?

దాదర్ ప్రాంతంలోని మహారాష్ట్రేతర హోటళ్ళను లూటీ చేశారనీ, వార్లీ, మాహే, అంధేరీ, లాలాబాగ్ ప్రాంతాలలో గృహదహనాలు విస్తృత రూపంలో జరిగాయనీ వార్తలు తెలుపుతున్నాయి. ప్రభుత్వ మిచ్చే వార్తలలో ఎవరికెంత నష్టం సంభవించిందో విశదీకరించలేదు. ఐనప్పటికీ దౌర్జన్యకాండ విజృంభించిన ప్రాంతాల పేర్లను బట్టి, అచటి నివాసితులను బట్టి దక్షిణాత్యుల పైనే హింసాకాండ గృహదహనాలు కేంద్రీకరించబడ్డాయని ద్యోతకమవుతున్నది.

బొంబాయి నగరం భారతదేశమంతటి సంపదతో, అన్ని జాతుల ప్రజల శ్రమతో నిర్మించబడిన మహాపట్టణం. కేవలం మహారాష్ట్రలో వుందిగాన ఇతరులను బెదిరించి, తన్ని తరిమివేదామనే ఆలోచనకు తావు యివ్వడమే భారత జాతీయతకు, సమగ్రతకు మహాపచారం చేసినట్లవుతుంది.

అందుచేత శివసేనలాంటి ఫాసిస్టు అహంకారసంస్థ ఆటలను తక్షణం అరికట్టాలి. మహారాష్ట్ర మంత్రివర్గం ఈ కర్తవ్య నిర్వహణలో యింతవరకు విఫలమయింది. అవుసరమైతే కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకొనైనా సరే ఎస్. కె. పాటిల్ దత్తపుత్రుల దుండగాలను తక్షణం అణచివేయాలి.

బొంబాయి నగరంలోని వివిధ పరిశ్రమల్లో అన్నిజాతులకు చెందిన శ్రామికులు అనేక దశాబ్దాలుగా సోదరులవలె మెలగుతున్నారు. పెట్టుబడిదారీవర్గాల ఆర్థిక దోపిడికి వ్యతిరేకంగా అనేక వీరోచిత పోరాటాలను జరిపారు. కార్మిక వర్గమంతా చేదోడువాదోడుగా నిలబడి, శివసేన ఆగడాలను ఓడించటం తక్షణ కర్తవ్యమని మనవి చేస్తున్నాం. కార్మికసంఘాల నాయకత్వమంతా ఐకమత్యంతో యిందుకొరకు కృషిచేసి, మానవసౌభ్రాతృత్వాన్ని కాపాడటంలో కార్మికవర్గం అగ్రగామిపాత్రనునిరూపించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

పశ్చిమాసియాలో పెకింగ్ ఎత్తుగడలు

డిమిత్రివాల్‌స్కీ

"ఇటీవల ఇజ్రాయెల్‌యొక్క దుర్మార్గమణ తత్వం పెరిగిపోతూంది". అని పెకింగ్ పీపుల్స్ డెయిలీ జనవరి 6 వ తేదీ సంచిక వ్యాసం ఉటంకించుతూ అదనంగా అభిప్రాయాన్నిలా వివరించింది.

"ఈ రాజకీయ పరిష్కారం అనబడే దాంతో అరబ్బులు మోసపోరు.....దుర్మార్గమణను ప్రతిఘటించాలంటే పట్టుదలగా సాయుధ పోరాటాన్ని సాగించటమే సరియైన మార్గమని అరబ్ ప్రజలు అభిప్రాయపడుతున్నారు, అమెరికన్ సామ్రాజ్యవాదమూ సోవియట్ రివిజనిజమూ "రాజకీయ పరిష్కారం" పేరిట ఆడే కపటనాటకాన్ని అరబ్ ప్రజలు దృఢంగా వ్యతిరేకిస్తున్నారు.

పెకింగ్ పీపుల్సు డైలీ వ్యాసంలోని పై అభిప్రాయాలు తప్పనిసరిగా అధికారవర్గాల అభిప్రాయాలను ప్రతిబింబమేఅయిఉంటాయి. ఇలాంటి పరిభాషలో యిలాంటి ఉద్ఘాటనలు పెకింగు ప్రచారకుల అలవాటులో ఉన్నవే. కాని వారు అరబ్ ప్రజల తరపున మాట్లాడుతున్నామనటం మాత్రం స్వాతిశయమే. అరబ్ ప్రజల జాతీయ ఉద్యమాన్ని బలపరుస్తున్నారు. సహజంగా ఇజ్రాయెలు ఆక్రమించిన భూభాగాలలో సాయుధ పోరాటం సాగించడంకూడా అరబ్ జాతీయ ఉద్యమంలో భాగమే.

మరి పెకింగ్ రాజకీయవేత్తలు అరబ్ ప్రజలకు వ్యతిరేకమైన వర్గాల నుంచికాక మరొక్కడ నుంచి అరబ్‌ప్రజల మధ్యప్రాప్య సమస్య రాజకీయ పరిష్కారాన్ని వ్యతిరేకిస్తున్నారన్న సమాచారం సేకరించగలరు?

ఇజ్రాయెలీ దుర్మార్గమణ ప్రయోజనాలను రద్దుచేయగల రాజకీయ పరిష్కారానికి అనుకూలంగా, పలుకుపడిగల అరబ్ నాయకులూ, అరబ్ అధికార వర్గాలనుంచి కూడా అనేకమార్లు ప్రకటనలు వచ్చినవి. ఐక్యఅరబ్ రిపబ్లిక్కూ, మిగతా అరబ్ దేశాలూ 1967 నవంబరు 22 వ తేదీనాటి భద్రతా మండలి తీర్మానాన్ని ఆమోదించినవి ఆ తీర్మానాన్ని అమలు పరచడంలో భద్రతా మండలి ప్రతినిధి జారింగుకు సర్వవిధాలా తోడ్పడుతూ వచ్చినవి, పరిష్కార మింకా ప్రతిష్టంభనలో పడివున్నదంటే వారి తప్పేమీలేదు. ప్రతిష్టంభన బాధ్యత అంతా ఇజ్రాయెలుదీ, దానిని బలపరచే పాశ్చాత్యవర్గాల వారిదీ మాత్రమే. వాళ్ళే మధ్యప్రాప్యంలో ఉద్రిక్తతను కొనసాగిస్తే ఆ వాతావరణంలో ఇజ్రాయెలు తాను క్రమించుకున్న భూభాగాలను అట్టిపెట్టుకోడానికి వీలుకలుగుతుందని ఉద్దేశపడుతున్నారు. అంతేకాదు మరో దండయాత్రనే గనుక రెచ్చగొట్టినట్లయితే మరి కొంత అరబ్‌భూభాగాన్ని ఆక్రమించుకో వచ్చునన్నో. లేకపోతే ఇజ్రాయేలు ఉనికికే ప్రమాదమేర్పడ్డదని సాకుచూపి అమెరికా నుంచి అదనంగా ఆయుధాలూ పీకపడితే మిలిటరీ సహాయాన్ని కూడా పొందవచ్చునని ఉసిగొలిపేందుకు ఇజ్రాయెలులోనూ, యితరచోట్ల కూడా ఉన్నారనే విషయం రహస్యమేమీ కాదు.

పీపుల్సు డెయిలీ వ్యాసాన్ని అర్థం చేసుకోగలిగినంతవరకూ యీ యుద్ధోన్మాదుల వైఖరికి చైనా నాయకుల వైఖరికీ యేమీ భేదమున్నట్లు ధ్యోతకం కావటంలేదు. మరీ అనుమానాస్పద మేమంటే మధ్యప్రాప్యంలో పరిస్థితి మరోదండయాత్ర పెట్టగల్గేంత విషమంగా ఉన్న సమయంలో చైనా నాయకుల వైఖరి ప్రకటన మైంది. ఇందులోగల అంతర్యమేమిటా? అని తెలుసుకోవాలంటే కొన్ని వాస్తవాలను ముఖ్యంగా మావో మురా విర్జయించుకున్న సాధారణ విదేశాంగ విధానం యొక్క కర్తవ్యాలనుని జ్ఞప్తికి తెచ్చుకోడం మంచిది.

1965 లో ఒక అరబ్ ప్రతినిధివర్గంతో మావో-సే-టుంగ్ "అమెరికా బందానికి మీద ముఖద్వారం మాది పెకటిదారి." అన్నాడు. మరి ఛాలా కాలంగా మావోయిస్టులు అముఖద్వారానికి తాళం చెవులెక్కడని వెతుకుతున్నారు. కొంతకాలం క్రిందట పాలస్తీనా విముక్తి సంఘటన నాయకుడు అహమన్ చౌక్రీని పట్టారు. 1967 లో అయన్ను నాయకత్వంలోనించి పూడబెరకడంతో పెకింగు ఆశలకు రెక్కలొచ్చినట్లయింది. అయినా వారి ప్రయత్నాలు మానుకోలేదు. మరి కొన్ని పాలస్తీనా అరబ్ జాతీయ వర్గాలను పట్టడానికి ప్రయత్నాలు కొనసాగిస్తూనే వచ్చారు.

ఉదాహరణకు దక్షిణ యెమెన్‌లో బ్రిటిషుపాలనకు వ్యతిరేకంగా పోరాడిన రెండు జాతీయ విముక్తి సంస్థల్లో ఒకదానితో సంబంధం ఏర్పరచుకోవాలని చూచారు. రీతా దక్షిణ యెమెన్ 1967 లో స్వతంత్రం పొందినప్పుడు ఆ సంస్థ నాయకులు అధికారంలోకి రాలేకపోయినారు. కాని అరేబియన్ ద్వీపకల్పం యొక్క దక్షిణభాగం పెకింగుకు ఆశలూరిస్తూనేవుంది. ఎర్రసముద్ర ప్రవేశ ప్రాంతంలో స్థావరం ఏర్పాటు చేసుకుంటే, ఉత్తరోత్తరా సూయెజ్ ప్రవర్తనను రొంగనున్నపుడు ఆ ప్రధానమైన రహదారి వెంట తన ప్రాబల్య స్థావరాలు నేర్పాటు చేసుకోవచ్చునని పెకింగు తాపత్రయం.

మరో ఉదాహరణ; "సంస్కృతి విప్లవ" సమయంలో ప్రపంచ మంతటినుంచీ, చైనా రాయబారులందరినీ వెనక్కు రప్పించడం జరిగింది. ఒక్క కెయిరో రాయబార కార్యాలయానికి మాత్రం అత్యున్నతస్థాయిగల దౌత్యవేత్తిజ్ఞుణ్ణి నేరాయించి పంపడం జరిగింది. సిరియా అధ్యక్షుడుకు మాత్రం "మావో ప్రవచనాలు" పెద్దయెత్తున ఎగుమతి చేయబడినా, మిగిలిన అరబ్‌దేశాలతో అర్థిక సంబంధాలు పెంచుకోవాలని కూడా పెకింగు ప్రయత్నించింది.

ఆ రోజుల్లోనే పెకింగ్ అరబ్‌దేశాల ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోడానికి తీవ్రమగు కృషి చేసింది. దీనివల్ల పరిస్థితి రెంతవర కొచ్చినాయంటే సిరియాలోని చైనా దౌత్యరాయబారులోయోగులనందరికీ దౌత్య ప్రతిపత్తి రద్దుచేయడం జరిగింది.

ఆ కాలంలోనే ప్రత్యేకంగా 1967 వసంత ఋతువులో మావో ఏజంట్లు అరబ్ దేశాల్లో సోవియట్ వ్యతిరేకోన్మాదం రెచ్చగొట్టడానికి తీవ్రప్రయత్నాలు చేశారు. ఇదంతా మధ్యప్రాచ్య సంఘర్షణలో పెకింగ్ అవలంబించిన వైఖరికోసగల ఆంతర్యమేమిటో బోధపడుతూ వుంది. మావోయిస్టులు ఈ సంఘర్షణమీద చాలా ఆశలు పెట్టుకుని వున్నారు.

ఇజ్రాయెలు యొక్క 1967 జూన్ దండయాత్రతో మావోయిస్టులకు మంచి అవకాశం దొరికింది. జనరల్ డయాన్ యొక్క ఇజ్రాయిలీ సైన్యాలు కెయిరో, డమాస్కస్‌ల మీదకు నెట్టబడ్డాయి తరుణంలో పెకింగ్ నాయకులు భద్రతా మండలి చేసిన యుద్ధ విరామ తీర్మానాన్ని నిరసించారు. నవంబరులో భద్రతా మండలి అరబ్ భూభాగాల నుంచి ఇజ్రాయెలీ సైన్యాలుపసంహరింపబడాలని తీర్మానించి నప్పుడు మావోయిస్టులు ఆ తీర్మానం చిల్లి గవ్వక్కూడా కొరగాదని ప్రకటించారు. అంటే ఆ తీర్మానం అమలు

(మిగతా 3 వ పేజీలో)

తిరుపతిలో రోడ్ల ప్రక్కనున్న పేదల బంకుల తొలగింపు

ప్రధాని రాక సందర్భంగా పురపాలక సంఘం, పోలీసుల దౌర్జన్యం

తిరుపతి, ఫిబ్రవరి 10

శ్రీ సంజీవరెడ్డి పుత్రుని వివాహ సందర్భంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రాకను పురస్కరించుకొని తిరుపతి పట్టణ వీధులలో రోడ్ల అంచున ఎన్నో ఏండ్లనుంచి వున్న ప్యాన్సీ రామగ్రి, టీకీ, ఆకు, వక్క అమ్ముకునేవారి బంకులను (బడ్డీలను) పురపాలక సంఘంవారు, పోలీసులు కలసి దౌర్జన్యంగా తొలగిస్తున్నారు.

ఆ కారణంగా వారి దినసరి వ్యాపారం నష్టపడుతున్నందున పేద, చిన్నవ్యాపారస్థులు గోలపెట్టుతున్నారు.

శ్రీ సంజీవరెడ్డి పుత్రుని వివాహం అనంతరం శ్రీమతి ఇందిరా ఆంధ్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి హాజరవుతారు. ఆమె రాక సందర్భంగా ఆమె రక్షణకుగాను యీ విధంగా ఏర్పాట్లు చేస్తున్నామనిపోలీసు అధికారులు తెలియజేయుచున్నారు.

తిరుపతికి స్వర్గీయ పండిట్ నెహ్రూ లాంటి మహానాయకులు వచ్చినపుడు సహితం అమలు జరగని కొన్ని నిర్బంధ దర్యలు రక్షణ పేరిట ప్రభుత్వాధికారులు అమలు జరిపిస్తున్నట్లు తెలుస్తున్నది.

శ్రీమతి గాంధీ సభావేళలకు పత్రికా విలేకరులు హాజరు కావాలనుకున్నచో ముందుగా తమ ఫొటోకార్డులు జిల్లాకలెక్టరుకు పంపి వారిచేత అనుమతి పొందాలని అలా పొందినవారికే అవకాశంవుంటుందని తెలియజేశారు. 25సంవత్సరాలుగాపట్టణంలోప్రముఖ విలేకరులుగా వుంటున్నవారు యీ దర్యతమను కించపరచేది తప్పుగావుంది వేరు కాదని భావిస్తున్నాను.

ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజా నాయకులు యీ విధమైన ఆంక్షలు పెట్టూ, రక్షణలు కల్గించుకుంటున్న తీరు చూస్తుంటే ప్రజలకంటే కాంగ్రెసు నాయకులకు ఎంతభయంగా వుందో అర్థమవుతుందని, స్థానిక విద్యావంతులు వ్యాఖ్యానిస్తున్నారు. (వి. వి.)

చిన్నాపురం గ్రామ పంచాయతీ పన్నులు పూర్తిగా వసూలు

చిన్నాపురం, ఫిబ్రవరి 10

కృష్ణా జిల్లా బందరుమండలం చిన్నాపురం గ్రామ పంచాయితీ పన్నులు 1968-69 సంవత్సరానికి పూర్తిగా వసూలుచేయ బడ్డాయి. జనవరి 31 కే పన్నులు వసూలయినందున గ్రామస్థులకు గ్రామ పంచాయితీ సర్పంచ్ అభినందనలు తెలియ జేశారు.

గత బుధవారంనాడు హైదరాబాద్ రోటరీ క్లబ్ సమావేశం రిడ్జ్ హోటల్‌లో శ్రీ వాసుదేవనాయక్ అధ్యక్షతన జరిగింది.

లేఖలు

తెలుగులో మనియార్డరు ఫారాలు ప్రవేశపెట్టాలి

అయ్యా!

ఆంధ్రకు భాషా రాష్ట్రమేర్పడి 12 ఏండ్లు నిండినది. కాని, తెలుగుభాషలో మనియార్డరు ఫారాలు లేకపోవటం ప్రతి తెలుగువాడు విచారించాల్సిన విషయం.

కేరళ, మైసూర్, మద్రాసు, తమిళనాడు రాష్ట్రాల్లో ఆయా మాతృభాషల్లో మనియార్డరు ఫారాలు ప్రచురించి తమ భాషల్ని గౌరవిస్తున్నారు. తెలుగు దేశంలో తెలుగు భాషకు గౌరవంలేకపోగా, హిందీ భాషను పులమాలని ఎదురుతెన్నులు చూస్తున్నారు. కాంగ్రెసు మంత్రులు.

తెలుగులో మనియార్డరు ఫారాలను ప్రచురిస్తే ప్రతి సామాన్యుడు చదువుకొని స్వయంగా దానిని పూర్తి చేసుకోగలడు. ప్రస్తుతం వస్తున్న ఇంగ్లీషు, హిందీ ఫారాలను ఆ భాషలు తెలిసినవారే తప్ప మిగతా వారు సామాన్యులు పూర్తిచేసుకోలేరు.

కనుక తెలుగు భాషలో మనియార్డరు ఫారాలను ప్రవేశపెట్టాలని ఎదురుచూసేవారి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,
బి. వెంకటస్వామిరెడ్డి,
కనుపర్తి గ్రామ యువజన సంఘాధ్యక్షుడు.

సభలు - సమావేశాలు

నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం ఈనెల 13 వ తేదీన జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

కర్నూలుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ అత్యవసర సమావేశం ఈనెల 13 వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

కృష్ణా జిల్లా వ్యవసాయ కార్మికసంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం ఈనెల 15 వ తేదీన పగలు 12 గంటలకు కంకిపాడు జిల్లా కానూరులో జరుగుతుంది

* * *

ఇటీవల ఆందోళన కారణంగా వేయబడిన ఎస్. వి. యస్. ఆర్. సూపర్‌వైజర్స్ అసోసియేషన్ (బ్రాంచి) సమావేశం గుడివాడలో ఈ 23 వ తేదీన జరుగుతుంది. డివిజినల్ కంట్రోలర్ శ్రీ జి. వి. గుప్తా సమావేశ ప్రారంభకులు.

బీడీ కార్మికులకు కనీసవేతనాలు

పునర్నిర్ణయించాలని వరంగల్ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ మహాసభ డిమాండ్

వరంగల్, ఫిబ్రవరి 10

బీడీ కార్మికులకు ప్రస్తుతం యజమానులు చెల్లిస్తున్న కనీస వేతనాలు ఇతర రాష్ట్రాలతో పోల్చినచో చాలా తక్కువగావున్నందున ప్రభుత్వం వెంటనే పూనుకొని ఇతర రాష్ట్రాల కంటే తక్కువకాకుండా కనీస వేతనాలను పునర్నిర్ణయించాలని వరంగల్ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ మహాసభ డిమాండ్ చేసింది.

వరంగల్ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ 14 వార్షిక మహాసభ గత నెల 28 వ తేదీన యూనియన్ అధ్యక్షులు శ్రీ యం. కృష్ణమూర్తి అధ్యక్షతనజరిగినది

ఈమహాసభను శ్రీసర్వదేవభట్లరామనాథం ప్రారంభిస్తూ కార్మికులు తమ హక్కుల సాధనకై ఆర్థిక పోరాటాలు సాగిస్తూ, నవ సమాజ నిర్మాణానికై రాజకీయ పోరాటాలు నిరవధికంగా సాగించాలన్నారు. రష్యా తదితర సోషలిస్టు దేశాలు నెరవేసిన ఉత్పాదక కార్మికపోరాట ఘట్టాలను అదర్శంగా గైకొని ముందు సాగాలన్నారు.

తదనంతరం జిల్లా మరియు పట్టణకమ్యూనిస్టు సమితి కార్యదర్శులు శ్రీయుతులు కొండపల్లి గోపాలరావు, యం. కాళిదాసు సందేశాలిచ్చారు.

తర్వాత యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. రాజనారాయణ కార్యదర్శి నివేదిక మరియు 1967-68 సంవత్సర ఆదాయ వ్యయముల పట్టికను ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి.

నూతన సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షులుగా శ్రీ యం. కృష్ణమూర్తి ఉపాధ్యక్షులుగా శ్రీ అల్లి రాజయ్య, శ్రీమతి కొంగ పల్లమ్మ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యస్. రాజనారాయణ, కార్యదర్శులుగా, శ్రీమతి టి. సుశీల, శ్రీయుతులు జి. ఉప్పయ్య, సర్‌బుండ్ ఖాన్, సోతుపిరిగా బిడ్డి వీరయ్య, మరి కొందరు కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడ్డారు.

తెలంగాణా ప్రజాకవి పోలిశెట్టి ఎట్టిశ్వరంతంగా అమెరికా కరుపుగావుని గతనెల 19 వ తేదీన జరిగిన అఖిలపక్ష ఒప్పందం ప్రకారం అమలు చేయుటకు నిరాటంకంగా ముందుకు సాగాలని ప్రభుత్వాని కోరుతూ తీర్మానించబడింది.

పోచంపాడు ప్రాజెక్టు సత్వర నిర్మాణానికై సరళ దర్యలు గైకొనాలని ప్రభుత్వాన్ని కోరారు.

బీడీ భాగ్యనాలలో పని చేయుచున్న కార్మికులకు యజమానులు సరియగు ఎరికరాలు ఇవ్వటంలేదు. (ఉదా॥ చాటలు బొంతలు వగైరా) మూత్రశాల మరియు మరుగుదొడ్ల శుభ్రతమొక నిర్లక్ష్య వైఖరి అవలంబించబడుతుంది. ఫలితంగా దుర్వాసన వంటి వాటికి కార్మికులు గురికాక తప్పలేదు. ఈ విషయమై యూనియన్ అనేక సార్లు యజమానుల దృష్టికిగొని వచ్చినా ఏలాంటి దర్య గైకొనబడలేదు. కాబట్ట యజమానులు ఈ నిర్లక్ష్య వైఖరిని గర్హిస్తూ, వెంటనే నీరు, గాలి, వెలుతురు లాంటి కార్మికుల కనీస సౌకర్యాలకు తగు శ్రద్ధ గైకొనాలని ఈ మహాసభ కోరుచున్నది. కారఖానాలో పనిచేయు కార్మికులకు పట్ట ప్రమాణంగా లభించుచున్న బోనసులాంటి కొన్ని హక్కులను కాజేయుటకై యజమానులు ఏవేవో కారణాలు చూపి, పైహక్కులను ఇవ్వటంలేదు.

అంతేకాదుండా కార్మికులను సరిపోను పని ఇవ్వటంద్వారా అనేకవిధాల అడ్డగోలు కల్పించుచూ వారికి కావలసిన ఒకేసు గ్రామాలలో కంట్రాక్టర్లచేత తక్కువ కూలికి చేయించుచున్నారు. అగుపల్ల యిటువంటి ఎరిదీరని రొలుచుటవలని కార్మిక బ్రాంచి కాయలు వెంటనే తగు దర్యలు తీసుకోవాలని యీ మహాసభ కోరింది. (పి. పి.)

అన్నాదురైకి శ్రద్ధాంజలి

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీఅన్నాదురై మృతి డి. యం. కె.పార్టీకేకాక, తమిళనాడు ప్రజాతంత్ర ఉద్యమాలకే తీరనిలోటు,

డాక్టర్ సదాశివన్ నాయకత్వానగల మద్రాసు డాక్టర్లబృందం అన్నాదురైను కాపాడేందుకు 5 రోజులపాటు ప్రయత్నించింది. అయితే అన్నాదురైకు వచ్చిన అస్వస్థత డాక్టర్ల ప్రయత్నాలను విఫలంచేసి, అన్నాదురైను బలిగొన్నది,

మెరినాబీచ్‌లో అన్నాదురై భౌతిక కాయాన్ని ఖననం చేసేందుకు ఊరేగింపుగా బయలుదేరిన విచారకరమైన సామాన్య ప్రజానీకాన్ని చూస్తే తమిళనాడు ప్రజల హృదయాలలో అన్నాదురైపట్ల వున్న గౌరవభావం అర్థం అవుతుంది.

ప్రజలను విడిచిపోయిన అన్నాదురైకు భారత కమ్యూనిస్టు పార్టీ హృదయ పూర్వక జోహార్లను సమర్పిస్తూ, ఆయన మృతివలన విచారంలో అన్నాదురై నిర్ణయాత్మకమైన పాత్రను వహించారు.

డి. యం. కె. పార్టీ కొత్త నాయకొద్ది కాలంలోనే నిర్దిష్టమైన నూతన పథంలో పయనిస్తున్న సమయంలో అతి భయంకరమైన మృత్యువు అన్నాదురైను తన విషకౌగిలిలోకి తీసుకున్నది.

అత్యవసరంగా పరిష్కారం కావలసిన ముఖ్య సమస్యలు నేడు తమిళనాడు ప్రజాతంత్ర ఉద్యమం ఎదుర్కొంటున్నది. స్వార్థ పరశక్తులు, పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలు, భూస్వాములు, కార్మికులకు వ్యతిరేకంగా పాశవికదాడిని ప్రారంభించారు. తంజావూరు జిల్లాలోని కిలవెన్మణిలో యిటీవల జరిగిన హృదయ విదారక సంఘటన, ఒక ఉదాహరణ.

కాంగ్రెసు నాయకత్వం ప్రస్తుత విధానలను వెనుక్కుత్రిప్పేందుకు, తిరిగి అధికారాన్ని సంపాదించుకునేందుకు కొత్త కుట్రను జరిపేందుకు ప్రయత్నిస్తున్నది.

అన్నాదురై మృతిని ఆసరాగా తీసుకుని అభివృద్ధి నిరోధక, ప్రాంతీయ దురాభిమాన, విచ్ఛిన్న కరశక్తులు, తమ స్వలాభంకొరకు అవసరమయిన కార్యక్రమాన్ని తీసుకొనటం తధ్యం

ఇటువంటి పరిస్థితులలో డి యం. కె. నాయకత్వం బదులైన అనేక బాధ్యతలను స్వీకరించవలసి వుంటుంది.

అభివృద్ధినిరోధక, స్వార్థపర శక్తుల కార్యక్రమాలు అడుకట్టించి, కార్మికుల, హక్కులను, ప్రజాతంత్ర ఉద్యమఐక్యతను రక్షించి, పాలకపక్షపార్టీలను పటిష్టవంతం చేసినమేరకు, అన్నాదురైలేని లోటును ప్రజలకు ఆయన పట్ల వున్న భక్తి గౌరవం, ప్రేమను భర్తీ చేయవచ్చును.

ఈ మార్గంలో డి. యం. కె. నాయకత్వంచేసే ప్రతి ప్రయత్నానికి భారత కమ్యూనిస్టుపార్టీ తన సహకారాన్ని అందిస్తుంది.

ప్రజాతంత్ర ఉద్యమం ఎదుర్కొనవలసిన తక్షణ కార్యక్రమాన్నిరూపొందించడంలోను, అన్ని స్థాయిలలోను డి. యం కె.కు మిరింత సహకారాన్ని అందించేందుకుకమ్యూనిస్టుపార్టీ అన్ని విధాలా ప్రయత్నిస్తుంది.

ప్రజలను వదలిపోయిన నాయకుని స్మృతి చిహ్నంగా ఆయనపట్ల నిజమైన జోహార్లను అర్పించగల మార్గం ఇది ఒక్కటే.

ఎస్. కె. కృష్ణన్

మునిగిపోయిన ఆయన కుటుంబానికి తన సానుభూతిని తెలియచేస్తున్నది.

మంచి రచయిత, వక్త, అనుభవంకలిగిన రాజకీయవేత్త, ప్రజానాయకుడు అయిన అన్నాదురైను ప్రస్తుత పరిస్థితులలో కోల్పోవటం దేశానికి తీరనిలోటు.

తమిళనాడు సాంఘిక సంస్కరణ ఉద్యమాల నుండి రచ్చిన అన్నాదురై, కాంగ్రెసు తప్పుడు పరిపాలనకు వ్యతిరేకంగా శక్తివంతమైన ప్రజాతంత్ర ప్రతిపక్ష పార్టీగా డి. యం. కె. పార్టీని అభివృద్ధిపరచి కొద్దికాలంలోనే తమిళనాడ్‌లో కాంగ్రెసు గుత్తాధిపత్యాన్ని చావుదెబ్బ కొట్టాడు.

వేర్పాటు ధోరణులు, ప్రాంతీయ దురభిమానాలకు దూరంగా, ప్రజాతంత్రపార్టీగా డి. యం. కె. మారేందుకు అన్నాదురై నిర్ణయాత్మక పాత్రను వహించారు. డి యం. కె. పార్టీలో కలిగిన రాజకీయ సిద్ధాంత విభేదాలను నిర్మూలించి, అపార్టీని సంఘటిత పరచటంలో కూడ అన్నాదురై నిర్ణయాత్మకమైన పాత్రను వహించారు. 1967 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెసుకు ఘోరపరాజయం కలిగించి డి.యం.కె. మంత్రివర్గంను నెలకొల్పటంలో కూడ

వియత్నాం డిమాండుకు ప్రాధాన్యతోడ్పాటు

మాస్కో, ఫిబ్రవరి 8

పారిస్ శాంతి సంప్రతింపులు రొలిఘట్టం లోనే రాజీయ. సైనిక సమస్యలను చర్చించాలని ఉత్తర వియత్నాం చేసిన డిమాండ్‌ను ప్రాధాన్యత నేడు పూర్తిగా బలపరచింది.

శాంతి సంప్రతింపులలో అభివృద్ధికి పోవడానికి అమెరికా కారణమనీ, సైనిక సమస్యలను ముందుగావర్చించాలని అమెరికా పట్టుబడుతూ ప్రధాన సమస్యలపై చర్చకు అమెరికా అడ్డు తగుల్తోందనీ ప్రావ్దా విమర్శించింది.

కాంబోడియా, వియత్నాంలలో సైనిక దర్యలను అమెరికా ఉధృతం చేస్తోందనీ, కొత్తగా కవ్వింపు దర్యలకు పూనుకొంటోందనీ, పారిస్ సంప్రతింపుల రొలిఘట్టంలో సైనిక సమస్యలు మాత్రమే చర్చించేటట్లు అమెరికా చొరవతీసుకోలేదనీ ప్రావ్దా విమర్శించింది.

కృష్ణా జిల్లా

ప్రజా సేవాదళ్ శిబిరం ముగింపు

14 రోజుల శిక్షణానంతరం పలు గ్రామాల్లో ఉత్సాహవంతమైన కవాతులతో

విజయవాడ, ఫిబ్రవరి 10

సుశిక్షితులైన ప్రజా సేవాదళ్ వాలంటీర్లు, ఈ నెల 7 వ తేదీ సాయంకాలం నడికుదురు, పురిటిగడ్డ, యార్లగడ్డ వెలివోలు, నిమ్మగడ్డ గ్రామాలలో కవాతు చేయటంతో జనవరి 25 న ప్రారంభమయిన కృష్ణాజిల్లా ప్రజా సేవాదళ్ జయప్రదంగా ముగిసింది.

జనవరి 25 ఉదయం శ్రీ చింతలపూడి రామలు అరుణ పతాకావిష్కరణతో ప్రజా సేవాదళ్ శిబిరం దివి తాలూకా నిమ్మగడ్డలో ప్రారంభమయింది. శ్రీ ఇందుకూరు సుబ్బరాజు శిబిరాన్ని ప్రారంభిస్తూ ప్రజా సేవాదళ్ లక్ష్యాలు, అవశ్యకతను వివరించారు. తొలుత జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు శిక్షణ శిబిరానికి హాజరవుతున్న విద్యార్థులకు, ఇన్‌స్ట్రక్టర్లకు స్వాగతం పలికారు.

14 రోజులపాటు ఉత్సాహపూరితంగా సాగిన శిక్షణా కార్యక్రమంలో 31 మంది విద్యార్థులు పాల్గ

హక్కుల సాధనకై ఐక్య పోరాటాలు

ప్రాథమికోపాధ్యాయ మహాసభలో శ్రీ విజయరామరాజు పిలుపు

ఏలూరు, ఫిబ్రవరి 9

"విద్యారంగంలో అపరిష్కృతంగా మిగిలిపోయిన సమస్యలు పరిష్కరించుకోవడం-అదేసందర్భంలో ఉపాధ్యాయుల హక్కుల సాధనకై పోరాటాలను తీవ్రతరం చేయవలసిన దశలో-యిందుకై ఉపాధ్యాయుల నందరిని సమైక్యపరచవలసిన ఈ దశలో ఫెడరేషన్‌లోని కొందరు పాక్షిక రాజకీయాలతో- నియంతృత్వ ధోరణిలో వ్యవహరించారు. ఇది సమైక్య ఉద్యమానికి తీవ్రనష్టాన్ని కల్గించింది. ఈ నష్టాన్ని భర్తీచేయుటకు మనం దీక్షవహించా"లని ప్రస్తుతం ఏలూరులో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ మహాసభకు అధ్యక్షత వహిస్తూ ఉపాధ్యాయ నాయకులు శ్రీ వి. విజయరామరాజు నేడు విజ్ఞప్తిచేశారు.

వివిధ అభిప్రాయాలు గలవారి నందరిని మన ఫెడరేషన్ ఏతాకం క్రిందకు సమీకరించి విశాలమైన ఐక్యఉద్యమాన్ని నిర్మించి, భవిష్యత్ పోరాటాలకు అనుగుణం కావాలని మీకు దరకు విన్నవితగా ఏజ్ఞప్తి చేస్తున్నాను. మా పోరాటం ప్రభుత్వంపైననో, అధికారులపైననో, స్థానిక సంస్థలపైననో - కక్షకొద్దీ సాగించే పోరాటంకాదు, ప్రభుత్వాన్నిమార్చే ఉద్దేశంతో చేసే పోరాటం అంతకంటేకాదు. మన పోరాటం అవిద్యపైన, మన పోరాటం విద్యాభివృద్ధికి నిరోధించే విధానాలపైన, విద్యావ్యాప్తినుఅంతరాయంకల్గించే ప్రభుత్వ వైఖరిపైననే.

మనది ధర్మబద్ధమైన పోరాటం. ఆంధ్రప్రదేశ్‌ను విద్యావిధానాలకు విలయంగా మార్చుటకు సాగే పోరాటం మనది. సుందరమైన భవిష్యత్‌లో ఆతిథి; దేశభక్తియుతమైన జాతిని తయారుచేసే పోరాటం మనది.

మన ఫెడరేషన్ త్యాగాలకు పెట్టింది పేరు. ఈ సత్సంప్రదాయాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళి ఉద్యమాన్ని పటిష్టంగా నిర్మించి, ఆశయ సాధనకు కదలిరా లని పెద్దలకు, ఉపాధ్యాయ మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆయన తన అధ్యక్షోపన్యాసంలో ఇంకా ఇలా చెప్పారు :

దేశంలో వివిధ రంగాలలో జరుగుతున్న ప్రగతి ప్రమాణాన్ని వేగంగా పెంచే దుకు, విద్యారంగంలో అభివృద్ధితోడ్పడుతుందన్నసత్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించలేక పోవడమే విద్యారంగంలో నేటి దుస్థితికి కారణం

ఏకోపాధ్యాయ పాఠశాలలు

పల్లె రాష్ట్రాలలోగల ప్రాథమిక పాఠశాలల్లో అత్యధిక భాగం ఏర్పాటుకు యే మాత్రం అనువుగాలేవు. సూర్యరశ్మి, వరదలకే ఇవి వాసయోగ్యంగా వుంటున్నవి. విద్యార్థులను ఆకర్షించేగుణ వుండకపోవడమేగాక అవి వారి పాలిట యమశాలలుగానూడా వున్నాయి. ఇక ఏకోపాధ్యాయ పాఠశాలల స్థితి మరీ దయనీయంగావుంది. ఆంధ్రప్రదేశ్‌లో సూటికి నలుబదివంతులు ఈ ఏకోపాధ్యాయ పాఠశాలే లున్నాయి.

ఏకోపాధ్యాయ పాఠశాలలని ఇద్దరు టీచర్లుగల స్కూలుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి. లేకపోతే పెట్టుబడికి తగిన ఉత్పత్తి లభించటం సాధ్యంకాదు.

ప్రాథమిక విద్యా పరిస్థితి

ప్రజల్లో విద్యాకాంక్ష పెరిగి తమ బిడ్డలను చదివించుకోవాలన్నభావం కల్గిన మాట యథార్థమే అయినా, ప్రాథమికస్థాయిలో మాత్రం శ్రద్ధను చూపడంలేదు. చేద ప్రజలకు అట్టి అవకాశాలూ లేవు.

ప్రభుత్వ చిన్నచూపు తల్లిదండ్రుల ఆగ్రహ్ధ, బిడ్డల వికాసాన్ని విరోధించే పాఠ్యాంశాలు, బోధనోపకరణములలేమి - విద్యాబోధనకు ఏ మాత్రం అనువుగా లేని పాఠశాలల వాతావరణంలో ప్రాథమిక విద్య పరిస్థితి అయోమయంగా తయారైంది. ఈ పరిస్థితినుంచి ప్రాథమిక విద్యను తప్పించి పునరుద్ధరణకు కార్యక్రమం చేపట్టవలసిందిగా కూడా కోరుతున్నాను.

ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విద్యారంగానికి మరీ ముఖ్యంగా ప్రాథమిక విద్యారంగానికి ఏమేటికాయేడు పెరుగుతున్న తన అదాయం దృష్ట్యాకాక తక్కువ కేటాయింపులను చేస్తున్నది.

విద్యాబోర్డుల అవశ్యకత

విద్యారంగంలో ప్రత్యక్షంగా పాల్గొంటున్న ఉపాధ్యాయులకు విద్యా పరిపాలనలో స్థానం లేకపోవటం అత్యంత కోదనీయమైన విషయం. విద్యతో ఎంతమాత్రం సంబంధంలేని ఇతరులద్వారా మాత్రమే నేడు విద్యాపరిపాలన సాగింపబడుతున్నది. పంచాయతీరాజ్ వ్యవస్థకిందకు పాఠశాలలు వచ్చిన తదుపరి దీని విషఫలితాలు మరింత చక్కగా మనకు తెలిసివచ్చాయి ఈవ్యవస్థ నుండి పాఠశాలలను వెంటనే తప్పించాలని విద్యాబోర్డుల నిర్వహణ క్రిందకు పాఠశాలలను అప్పగించాలని కొఠారి కమిషన్ సిఫారసుచేసింది. ఉపాధ్యాయులకు సమాన ప్రాతినిధ్యంగల విద్యాబోర్డుల నేర్పరచి; వాని నిర్వహణాక్రిందకు పాఠశాలలను తీసుకరావడం; ప్రభుత్వముండు. మనముండు గల ఒక తక్షణ కర్తవ్యమని మనవిచేస్తున్నాను.

ఆంధ్ర విద్యారంగంలో దాగున్న చూర్పులు

రాబోవు విద్యా సంవత్సరంలో జూనియర్ కళాశాల ఆవిర్భావంతో ఆంధ్ర విద్యారంగంలో నూతనమార్పులు రానున్నవి. ప్రజల్లో విద్యాకాంక్ష పెరిగి తమ బిడ్డలను చదివించుకోవాలన్నభావం కల్గిన మాట యథార్థమే అయినా, ప్రాథమికస్థాయిలో మాత్రం శ్రద్ధను చూపడంలేదు. చేద ప్రజలకు అట్టి అవకాశాలూ లేవు.

ప్రభుత్వ చిన్నచూపు తల్లిదండ్రుల ఆగ్రహ్ధ, బిడ్డల వికాసాన్ని విరోధించే పాఠ్యాంశాలు, బోధనోపకరణములలేమి - విద్యాబోధనకు ఏ మాత్రం అనువుగా లేని పాఠశాలల వాతావరణంలో ప్రాథమిక విద్య పరిస్థితి అయోమయంగా తయారైంది. ఈ పరిస్థితినుంచి ప్రాథమిక విద్యను తప్పించి పునరుద్ధరణకు కార్యక్రమం చేపట్టవలసిందిగా కూడా కోరుతున్నాను.

ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విద్యారంగానికి మరీ ముఖ్యంగా ప్రాథమిక విద్యారంగానికి ఏమేటికాయేడు పెరుగుతున్న తన అదాయం దృష్ట్యాకాక తక్కువ కేటాయింపులను చేస్తున్నది.

విద్యాబోర్డుల అవశ్యకత

విద్యారంగంలో ప్రత్యక్షంగా పాల్గొంటున్న ఉపాధ్యాయులకు విద్యా పరిపాలనలో స్థానం లేకపోవటం అత్యంత కోదనీయమైన విషయం. విద్యతో ఎంతమాత్రం సంబంధంలేని ఇతరులద్వారా మాత్రమే నేడు విద్యాపరిపాలన సాగింపబడుతున్నది. పంచాయతీరాజ్ వ్యవస్థకిందకు పాఠశాలలు వచ్చిన తదుపరి దీని విషఫలితాలు మరింత చక్కగా మనకు తెలిసివచ్చాయి ఈవ్యవస్థ నుండి పాఠశాలలను వెంటనే తప్పించాలని విద్యాబోర్డుల నిర్వహణ క్రిందకు పాఠశాలలను అప్పగించాలని కొఠారి కమిషన్ సిఫారసుచేసింది. ఉపాధ్యాయులకు సమాన ప్రాతినిధ్యంగల విద్యాబోర్డుల నేర్పరచి; వాని నిర్వహణాక్రిందకు పాఠశాలలను తీసుకరావడం; ప్రభుత్వముండు. మనముండు గల ఒక తక్షణ కర్తవ్యమని మనవిచేస్తున్నాను.

ఆంధ్ర విద్యారంగంలో దాగున్న చూర్పులు

రాబోవు విద్యా సంవత్సరంలో జూనియర్ కళాశాల ఆవిర్భావంతో ఆంధ్ర విద్యారంగంలో నూతనమార్పులు రానున్నవి.

ఉపాధ్యాయుల ప్రదర్శన: సభ

ఏలూరు, ఫిబ్రవరి 9

ఈ రోజు సాయంత్రం 5 గంటలకు మహాసభకు హాజరయిన ప్రతినిధులందరు కేసరిపల్లి ఆంజనేయులు స్థలంనుండి ఊరేగింపు జరిపి తిరిగి వై. యం. హెచ్. ఎ. హాలుకు చేరుకున్నారు. ఏలూరులో ఊరేగింపులు, ప్రదర్శనలపై నిషేధాజ్ఞలుపుండటంచే ప్రతినిధులంతా మౌనంగా ప్రదర్శనలు జరిపారు. ప్రతినిధుల ఊరేగింపు అగ్రభాగంలో 100 మందికిపైగా మహిళలున్నారు.

ఊరేగింపు అనంతరం జరిగిన బహిరంగ సభకు రాష్ట్ర ఉపాధ్యాయ నాయకులు, శాసన మండలి సభ్యులు శ్రీ జి. విజయరామరాజు అధ్యక్షతవహించారు.

కార్యక్రమాలు జరగనీయకుండా కొంత మంది స్వార్థపరులు అనేక విధాల యత్నాలు చేశారు. కాని వారికి, సమైక్యంగా వున్న 60శాతం మంది ప్రతినిధులు కనువిప్పు చేశారు. తమ స్వార్థపరులు పాల్పడ్డాక్షపడి ఇక ముందైనా ఉపాధ్యాయ సమైక్యత సాధనకు కలసి పనిచేస్తారని మహాసభ అభిప్రాయపడింది.

స్థానిక సి అర్. కళాశాల అధ్యాపకులు శ్రీ వేల్పుల నారాయణరావు, ప్రారంభ విద్యా సంపాదకులు, శ్రీ నోరి రామశర్మ, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ మాజీ కార్యదర్శి శ్రీ ఎ. పూర్ణచంద్రరావు, ఎల్బిమ గోదావరిజిల్లా టీచర్సు గిల్డు ఉపాధ్యక్షులు, శ్రీ దండు సత్య నారాయణరాజు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కౌన్సిలర్, పశ్చిమ గోదావరిజిల్లా ఎస్.జి.టి. సంఘ ఉపాధ్యక్షురాలు కుమారి టి. ఎల్. స్వరాజ్యం, ఏలూరు మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ ఎస్. ఇ ఖర్దర్, బహిరంగ సభలో ప్రసంగించారు.

రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ కొట్టి వెంకటేశ్వర్లు వందన సమర్పణతో సభ ముగిసింది.

ఎన్నికల ఘర్షణలో నలుగురి మృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

నేడు మధ్యంతర ఎన్నికలు జరిగిన నాలుగు రాష్ట్రాలలో ప్రత్యర్థి పార్టీల మధ్య జరిగిన ఘర్షణల్లో కనీసం నలుగురు మరణించారు. 140 మంది గాయపడ్డారు. వారిలో 78 మంది బీహార్‌లో, 60 మంది, పంజాబ్‌లో ఇరువురు గాయపడ్డారు.

కాంగ్రెస్ అభ్యర్థి మృతి

ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లా కరైనా నియోజకవర్గంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సలెన్‌వంద్ సింగ్, కాంగ్రెస్, భారతీయ క్రాంతిదళ్ అనుయాయుల మధ్య కొట్లాటలో మరణించారు, మరికొందరు గాయపడ్డారు.

పాట్నా, సరన్‌జిల్లాలోని కొన్ని కేంద్రాలలో తిరిగి పోలింగ్

పాట్నా, ఫిబ్రవరి 9

ఉజియర్పూర్, దుబిసైదపూర్, మణిపూర్, పాలు, లాల్‌గంజ్ నియోజకవర్గాలలోని కొన్ని పోలింగ్ కేంద్రాలవద్ద అల్లర్లుజరగడం వల్ల తిరిగి అక్కడ పోలింగ్ జరపవలసిందిగా ఉత్తర్వులు జారీచేయబడ్డాయి.

ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ వెంకటేశ్వర్నాథన్ ఈ విషయాన్ని పి. టి. ఐ. విలేకరికి తెలియజేస్తూ సరన్ జిల్లాలోని ఒక పోలింగ్ కేంద్రంలోను, పాట్నాజిల్లాలో మరొక పోలింగ్ కేంద్రంలోనూకూడా తిరిగి ఎన్నికలు జరపవలసిందిగా ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు

పై కేంద్రాలన్నిటిలోను తిరిగి ఈ నెల 11 వ తేదీన ఎన్నికలు జరుపబడతాయి

కళ్యాణదుర్గంలో పశు ప్రదర్శన పోటీలు

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 10

కళ్యాణదుర్గం పంచాయతీ సమితి ఈ నెల 2వ తేదీనుండి పశు ప్రదర్శనలోను గ్రామీణ ఆటలలోను పోటీలను నిర్వహించింది జిల్లా కలెక్టర్ శ్రీ అరోరా అధ్యక్షతన 7 వ తేదీ రాత్రి 8 గంటలకు బహుమతి ప్రధానసభ జరిగింది సభకు రాయచోటి రెవిన్యూడివిజనల్ ఆఫీసర్ శ్రీ రామచంద్రన్, శాసన సభ్యులు శ్రీ టి. ఎస్. మెరెఅప్పా, పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ రామేశ్వరరెడ్డి కళ్యాణదుర్గం సమితి మాజీ అధ్యక్షులు మెరిస్వామి, విరుపాక్షప్ప, అందారామప్పలు హాజరయ్యారు. కళ్యాణదుర్గ పంచాయతీ సర్పంచ్ శ్రీ సుబ్బారావు అతిథులను పూల మాలలతో సత్కరించారు.

బాల, బాలికల నృత్య ప్రదర్శనల అనంతరం విజేతలకు బహుమతీప్రదానం జరిగింది

భారత్‌లో కాశ్మీరు సంపూర్ణ విలీనం

శ్రీ ఎస్.కె. పాటిల్ ప్రసంగం

బొంబాయి, ఫిబ్రవరి 9

భారత్‌లో కాశ్మీరును సంపూర్ణంగా విలీనం చెయ్యాలని మాజీ రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు ఇక్కడ పేర్కొన్నారు.

కాశ్మీరే తమకు కాశ్మీరులో ఒక అంగుళం స్థలంకూడా కొనలేకపోతే అది ఎటువంటి జాతీయ సమగ్రత అని ఆయన ప్రశ్నించారు.

కాశ్మీరు భారత్‌లో భాగమనీ, అయితే అది వాస్తవం కావాలనీ అన్నారు. ఈ అంశాన్ని కేంద్ర మంత్రివర్గంలో ఆయన మంత్రిగా వున్నప్పుడు ప్రస్తావించారు. ప్రొఫెసర్ బలరాజ్ మధోక్ మరణించిన శ్యాంప్రసాద్ ముఖర్జీ జీవిత చరిత్రను ఆవిష్కరిస్తూ పై విషయం తెలియజేశారు.

చతుర్థ పంచవర్ష ప్రణాళికలో

సాగర్, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి

కేంద్ర ఇరిగేషన్ మంత్రిత్వశాఖ అధ్యయన బృందం సిఫారసు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

ప్రస్తుతం నిర్మాణం కొనసాగుతున్న ముఖ్యమైన అన్ని ఇరిగేషన్ పథకాలను, ప్రత్యేకించి గణనీయమైన ప్రయోజనాలనిచ్చే గండక్, కోసీ, కోసీరాజపూర్, బాంచి, నాగార్జునసాగర్, పోచంపాడు, తవా ప్రాజెక్టులను చతుర్థ ప్రణాళికలో పూర్తి చేయాలని కేంద్ర ఇరిగేషన్ మంత్రిత్వశాఖ అధ్యయనబృందం రూపొందించిన ప్రతిపాదనల్లో ప్రధానంగా పేర్కొన్నది.

చతుర్థ ప్రణాళికలో ఇరిగేషన్ పనులకు రు. 1140 కోట్లు కేటాయించాలని ఆ బృందం సిఫారసు చేసింది. ప్రస్తుతం నిర్మాణం కొనసాగుతున్న ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయడానికి రు. 831 కోట్లు, క్రొత్త పథకాలకు రు 250 కోట్లు అవసరమని తెలిపింది.

పైనసిఫారసుచేసిన మొత్తం కేటాయిస్తే చతుర్థ పంచవర్ష ప్రణాళిక ముగిసేనాటికి భారీ, మధ్యరకం, చిన్నరుహా ఇరిగేషన్ పథకాలక్రింద సాధారణంగా ప్రవహించే నదీజలాలలో 47 శాతం మాత్రమే వినియోగంలోకి వస్తుందని వివరించింది.

సాలీనాలభ్యమయ్యే 1880 మిలియన్ క్యూబిక్ మీటర్ల (136 కోట్ల ఎకర అడుగులు) వీటిలో 550 మిల్లియన్ క్యూబిక్ మీటర్లు ఇరిగేషన్‌కు ఉపయోగించవచ్చునని అంచనా వేయబడుతున్నది. 200 మిల్లియన్ క్యూబిక్ మీటర్ల మేర వినియోగం అంచనాలతో ప్రారంభమయ్యే చతుర్థ ప్రణాళిక, ప్రణాళిక ముగిసేనాటికి నీటి వినియోగం 250 మిల్లియన్ క్యూబిక్ మీటర్లకు పెరుగుతుంది.

చతుర్థప్రణాళికలో కూడానిర్మాణం కొనసాగుతున్న భారీ మధ్యరకం పథకాల వ్యయం రు. 2358 కోట్లుగాఅంచనా వేయబడుతున్నది. దానిలో రు 1218 కోట్లు 1969 మార్చి మాసాంతానికి వ్యయపరచబడుతుంది. ఆ పథకాలను పూర్తిచేయడానికి రు. 1038 కోట్లు అప్పుచేయవలసి వుంటుంది నిర్మాణం కొనసాగుతున్నఅగువర్ష్ణ, భీమా, వార్దా ప్రాజెక్టు నిర్మాణం బదవసంవత్సర ప్రణాళిక కాలంలోకూడా కొనసాగింపబడుతుంది.

నిర్మాణం కొనసాగుతున్న పథకాలను పూర్తిచేయడంతోపాటు, హెడ్‌వర్క్స్ కెనాల్ సిస్టంల రిమోడలింగ్, మెరుగుదలవంటి కొన్ని అత్యవసర పనులనుకూడా చేపట్టాలని అధ్యయనబృందం అభిప్రాయపడింది. ఉదాహరణకు, లక్ష ఎకరాలకు పైగా నీరును అందిస్తున్న గోదావరి ఆనకట్ట, గంగా కెనాల్‌క్రింద పనిచేస్తున్న భీకుగేట్ హెడ్ వర్క్స్ అవసరమైనన్ని సూపసలు కన్పిస్తున్నవి. వాటి విషయంలో తక్షణదర్యాప్తు తీసుకోవలసిన అవసరం ముంది. ఒక నిపుణులకమిటీ ఇదివరకే గోదావరి ఆనకట్టను పరిశీలించి ఎగువ ప్రాంతాన దానికి నిర్మించాలని సిఫారసు చేసింది. దుర్విజయికి. కొరతకు గురైన ప్రాంతాలలో కనీసం ఇరిగేషన్ సౌకర్యాలు కలిగించాలని, ఇరిగేషన్ విషయంలో ప్రాంతీయ అసమానతలను కొంగిందదానికి కొత్త ప్రాజెక్టులను చేపట్టాలని కూడా అధ్యయనం సిఫారసు చేసింది

క్రొత్త పథకాలకు రు. 250 కోట్లు కేటాయించడం చాలా అవసరమని అధ్యయనం అభిప్రాయపడింది.

పరిశోధన ప్రమోగాలకు రు. 27 కోట్లు కేంద్ర పాలిత ప్రాంతాలకు రు. 24 కోట్లు కేటాయించాలని కోరింది.

ఇరిగేషన్ ప్రాజెక్టుల మంజూరుకు, తిరిగి వచ్చే ఆర్థిక వనరుల ప్రాతిపదికలోపాటు ప్రయోజనం - వ్యయం నిష్పత్తి విధానాన్ని కూడా ప్రాతిపదికగా కొనసాగించాలని సిఫారసు చేసింది.

నిజలింగప్ప కమిటీ సిఫారసు చేసినట్లు నీటిమన్ను రేట్లను కొంత కాలపరిమితిలో (ఉదా 5 - 7 సంవత్సరాలలో) దశలవారీ హెచ్చించాలని సిఫారసు చేసింది.

అభివృద్ధిపనుల్ని పరిపడడంలోని పరిపాలన సంబంధమైన, తదితర చిక్కుల దృష్ట్యా, అభివృద్ధి పనుల్నిస్థానే తదుపరి రేట్లపై సర్ ఛార్జి విధించే మహారాష్ట్ర ఇరిగేషన్ కమిషన్ పైథరికి అధ్యయన బృందం అనుమతను చూపింది

ఇరిగేషన్ కార్యక్రమానికి రు 55 కోట్ల మేరకు విదేశ మారకద్రవ్యం అవసరమని అంచనా వేయబడింది. దానిలో రు.30 కోట్లు నిర్మాణం కొనసాగుతున్న ప్రాజెక్టులకు. మిగిలిన రు. 25 కోట్లు క్రొత్త పథకాలకు అవసరం.

ప్రాజెక్టులకు అవసరమైన సామాగ్రి అవసరంలో 60 శాతం దేశంలోనే లభ్యమౌతుందన్న అభిప్రాయం అధారంగా పై అంచనా వేయబడింది. మొత్తం అవసరంలో 40 శాతం విదేశాలలో దేశంలోనే లభ్యమౌతాయని భావించబడింది.

పంచవర్ష ప్రణాళికలో సాధించిన వ్యయమంచనవలసిన పెట్టుబడిని సూచిస్తూ మొదటి పంచవర్షం (1960 - 70) లో రు. 161 కోట్లు రెండవ సంవత్సరంలో రు. 222 కోట్లు వ్యయపరచాలని సిఫారసు చేసింది.

చతుర్థ ప్రణాళిక కాలంలో 6.4 మిలియన్ హెక్టారేల (159 కోట్ల ఎకరాలు) కు నీటిపారుదల శక్తిని సాధించడానికి, మొదటి రెండు సంవత్సరాలలో పెట్టుబడిని ప్రతిపాదించిన మొత్తాన్ని తగ్గించవలసిందని అధ్యయన బృందం తెలిపింది.

రాజస్థాన్ అసెంబ్లీకి స్వతంత్రపార్టీ సభ్యుని రాజీనామా

జైపూర్, ఫిబ్రవరి 9

శ్రీ రఘువీర్‌సింగ్ విస్సా (స్వతంత్ర) నేడు తన రాజస్థాన్ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

తేజ నిమోజక వర్గంలోని కూపర్ పట్నంలో డిగ్రీ కళాశాల స్థాపించేందుకై కృషి చేస్తానని తన ఓటర్లకిచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేకపోవడమే తన యీ రాజీనామాకు కారణమనీ, పైగా తన ఆరోగ్యం కూడ బాగాలేదనీ రాజీనామా లేఖలో ఆయన తెలియజేశారు.

శ్రీ విస్సా రాజీనామాతో 184 మంది సభ్యులుగల రాజస్థాన్ శాసనసభలో మూడు ఖాళీలు ఏర్పడ్డాయి.

రాజస్థాన్ శాసనసభలో కాంగ్రెసుకు 109, స్వతంత్రపార్టీకి 28, జనసంఘ్‌కి 10, భారతీయ కాంతిదళ్‌కు 12, ఎస్. ఎస్. పికి 7, కమ్యూనిస్టుపార్టీకి 1, యింకిపెండెంట్లకు 5, ఖాళీ 3 (మొత్తం 184) స్థానాలున్నాయి.

ఎన్నికల కొట్లాటలో 20మందికి గాయాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

బీహార్, పశ్చిమబెంగాలులో ఈ రోజున ప్రారంభమైన ఎన్నికల సందర్భంగా జరిగిన కొట్లాటలలో దాదాపు 20 మంది గాయపడ్డారని ఇక్కడకు వార్తలందాయి బీహార్, ప. బెంగాల్‌తోబాటు పంజాబు, ఉత్తరప్రదేశ్ కొన్ని ప్రాంతాలలో ఈ రోజు ఎన్నికలు జరిగాయి.

గయ జిల్లాలో రెండు ప్రాంతాలలోను, మాంఘీర్ పట్టణంలో ఆరు ప్రాంతాలలోను పాట్నాజిల్లాలో రెండు ప్రాంతాలలోను ఈ కొట్లాటలు సంభవించాయి. పాట్నాలోని ఇస్లాంపూర్ ప్రాంతంలో తుపాకులతో దాడి జరగడంవల్ల అల్లరుగుడు జనసంఘ్ కార్యకర్తలు గాయపడ్డారు.

మాంఘీర్ కొట్లాటలలో గాయపడిన జనసంఘ కార్యకర్తలు అసుపత్రిలో చేర్చబడ్డారు.

కలకత్తా ప్రాంతంలో బ్రాకర్లు ఉపయోగించడంవల్ల అల్లరుగుడు గాయపడ్డారు.

ఉత్తరప్రదేశ్‌లో 135, పంజాబ్‌లో 103. నియోజకవర్గాలలో ఈ మధ్యాహ్నం పోలింగ్ ప్రశాంతంగానే జరిగినట్టు ఇక్కడకు అందిన వార్తలనుబట్టి తెలుస్తుంది.

కేరళ శాసన సభలో వాకౌట్

తిరువనంతపురం, ఫిబ్రవరి 10

గత సాయంత్రం త్రిచూర్‌లో ఒక శాసన సభ్యునిపై జరిగిన దాడి గురించిన సమాచారాన్ని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఇవ్వలేనందుకు అసమ్మతిగా, కాంగ్రెసు, తిరుగుబాటు కాంగ్రెస్ సభ్యులు నేడు కేరళ శాసనసభ నుంచి వాకౌట్ చేశారు.

ఇటీవల మార్క్సిస్టు పార్టీకి రాజీనామా చేసి, ఇండిపెండెంట్‌గా వుంటున్న శ్రీ శేఖర్ నాయర్‌పై నిన్న కొందరు దాడి చేసి, కొట్టారు.

కమ్యూనిస్టుపార్టీ ఏర్పాటు చేసిన ఒక సభలో ప్రసంగించడానికి శ్రీ నాయర్ వెళ్ళండగా ఈ దాడి జరిగింది.

నల్గురు కమ్యూనిస్టు సభ్యులు, ఒక తిరుగుబాటు కాంగ్రెస్ సభ్యుడు ఈ దాడిపై తన జరగాలని వాయిదా తీర్మానానికి నోటీసు యిచ్చారు.

ఈరోజు ఉదయం పత్రికల్లో వార్త వచ్చిన ఈ దుర్ఘటన గురించి తెలుసుకున్నానని, యింకా అధికారరీత్యా నాకు జిల్లా అధికారులనుంచి ఎటువంటి సమాచారమూ రాలేదని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రస్తుతం శ్రీ శేఖరన్ నాయర్ త్రిచూర్ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మార్క్సిస్టులు ఆయనపై దాడి చేసి కొట్టారు.

ఈ దాడిని నంబూద్రిపాద్ ఖండిస్తూ శాసనసభలో ప్రకటనచేస్తూ ఈప్రకటనపై సమగ్ర దర్యాప్తు జరిపి నిందితుల్ని కఠినంగా శిక్షిస్తామని హామీ యిచ్చారు.

రాజకీయ విభేదాలున్నంత మాత్రాన వ్యక్తులపై దాడిజరపటం అనేది ఘోరమైన నేరమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

విభేదాలుంటే సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవటం సంప్రదాయమని అన్నారు.

ముఖ్యమంత్రి జారీ చేసిన స్పీకర్ తీర్మానాన్ని తిరస్కరిస్తేనో సక్కరలేదని యాలింగ్ యిచ్చారు.

రంగాచార్యులు

సజీవ దహన ఉదంతం

ఐదుగురి అరెస్టు: యం. టి. రాజు ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 10

నల్గొండ డిప్యూటీ సర్వేయర్ శ్రీ రంగాచార్యులు సజీవ దహన సంఘటనలో 5 గురు అరెస్టు చేయబడినారని రాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీ యం. టి. రాజు, నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు.

అరెస్టు చేయబడినవారు అందరూ తెలంగాణాకు చెందిన వారేనని అన్నారు.

సెటిల్మెంట్ డైరెక్టర్ వారిని సస్పెండ్ చేశారనీ, దర్యాప్తు సాగుతూఉందని అన్నారు.

కేంద్రమంత్రి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 10

జనవరి 27 న పట్టపగలే కిరసనాయిల్ పోసి నిప్పు అంటించిన పరిణామంగా దహనమైపోయిన నల్గొండ డిప్యూటీ సర్వేయర్ శ్రీ రంగాచార్యులు తెలంగాణా ఆందోళనకు గురయ్యి మరణించలేదనీ, తన ఆఫీసులో పరస్పర తగాదాలమూలంగా దహనమైపోయారని కేంద్ర న్యాయ శాఖ డిప్యూటీ మంత్రి మహమ్మద్ యూనుస్ సలీమ్ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో చెప్పారు.

నల్గొండలో శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించడానికివెళ్ళి తిరిగివచ్చిన అనంతరం ఆయన ఈ విషయం చెప్పారు.

రంగాచార్యులు మరణాన్ని పురస్కరించుకొని ఐదుగురిని అరెస్టు చేసినట్లు పోలీసు సూపరింటెండెంటు తనకు చెప్పారని అన్నారు.

అరెస్టు చేయబడిన వారిలో ఒకరు అంధ్రుడని అన్నారు.

త్వరలో రాజధాని ఎక్స్‌ప్రెస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలును గత వారం ప్రయోగం కోసం కొంతదూరం నడిపించారు. ఢిల్లీ నుండి హౌరా వరకు దీనిని నడిపించారు. ఇందులో పాత్రికేయులు మొదట ప్రయాణం చేశారు. యిది గంటకు 120 కిలోమీటర్ల సరైన వేగంతో ప్రయాణం చేసింది.

జపాన్ మినహా అనియాలోకలా త్వరగా పోయే రైలు యిదే.

అంతా సక్రమంగా జరిగితే ఫిబ్రవరి 22 నుండిగానీ, మార్చి ఒకటినుండిగానీ వారానికి రెండుసార్లు నడపబడుతుందని రైల్వే అధికారులు తెలియచేశారు.

కొత్త రైళ్ళ ఉత్పత్తి

ఇంతవరకు సగటున గంటకు 25 కిలో మీటర్ల దూరం పరిగే రైళ్ళస్థానే భారత దేశంలో అధునాతన రైళ్ళు ఏర్పాటు చేయబడుతున్నాయి

ఈ రాజధాని ఎక్స్‌ప్రెస్ న్యూఢిల్లీ. కలకత్తాల మధ్య నడుస్తుంది.

గోదావరి ఖనిలో ప్రశాంతత

హైదరాబాదు, ఫిబ్రవరి 10

బొగ్గుగనుల ప్రాంతాలైన కరీంనగర్ జిల్లాలోని గోదావరి ఖని, ఆదిలాబాదు జిల్లాలోని రామకృష్ణాపురంలో పూర్తిగా ప్రశాంత పరిస్థితి ఏర్పడ్డదని సింగరేణి కాలరీస్ సమాచార పౌర సంబంధాల శాఖాధికారి నేడు ఇక్కడ ప్రకటించారు.

కల్లోలాలకు గురి అయిన ప్రాంతంలో మిలిటరీ, పోలీసు యూనిట్లు, క్యాంపులు వేసి వున్నాయి కల్లోలానికి కారకులైన సంఘ వ్యతిరేక శక్తులను పోలీసులు కస్టడీలోకి తీసుకొని కేసులు పెడుతున్నారు.

గోదావరిఖని, రామకృష్ణాపురం క్యాంపులలో పని మామూలుగా జరుగుతున్నది.

ఉద్యోగులకు అవసరమైన సహాయ పౌకర్యాలను చేయాలని బొగ్గుకంపెనీ నిశ్చయించింది. ధ్వంసంచేయబడ్డ గృహాలు తిరిపేరిగ మేనేజ్‌మెంటు పూర్తిచేస్తున్నది.

కుమాస్తాలకు ఒకనెల వేతనం, వర్కర్లకు రెండు వారాల వేతనం అడ్వాన్సుగా అందిస్తుంటారనీ, సమీప భవిష్యత్తులో ఈ సమస్యలు తీరుతాయని మేనేజ్‌మెంటు విశ్వాసం వ్యక్తం చేసింది.

పంచాయతీ సంస్థలు: కొత్త దనికవర్గం

బెజవాడ, ఫిబ్రవరి 8

సామాజికాభివృద్ధి పంచాయతీ రాజ్‌ల ప్రభావం, కొత్త దళితవర్గ బలీయమైన రాజకీయ శక్తిగా రూపొందుతున్న గ్రామీణ ప్రాంతాలపై ఏ మేరకు వుందో సమూలంగా పరిశీలించవలసిన అవసరమున్నదని కేంద్ర మంత్రి శ్రీ వి. కే. అర్స్ అభి. రాష్ట్ర నేడుయిక్కడ అన్నారు.

పట్టణ ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాలన్నా సులభంగా అనుమానాస్పదాన్ని తొలగించవచ్చునని. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధిపనులే భయం హ్యూడల్ అవశేషాలు కొలిగిపోతున్నాయని ఆయన అన్నారు.

దేశం మొత్తంమీద ప్రస్తుతం 5,265 సామాజికాభివృద్ధి కేంద్రాలున్న

టెండరు నోటీసు

గ్రామ పంచాయితీ ఆఫీసు, ఏడిద.

Roc No. 95 69 A 2 Dated 6—2—69

ది 22—2—69 వ తేదీ శనివారం 3 గంటలవరకు ఏడిద గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని 69-70 సంవత్సరమునకు యీదిగువ నుదహరింపబడిన వాటి సప్లయి నిమిత్తము సీల్డు టెండర్లు తీసుకొనబడి అదేరోజు సాయంకాలము 4 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును. డిపాజిట్టు లేని టెండర్లు అంగీకరింపబడవు.

వ. నెం.	వివరం			డిపాజిట్టు
1.	69-70 సంవత్సరంనకు స్టేషనరీ సప్లయిచేయుట		రు.	25-00
2.	..	..	లైటింగు సామాను సప్లయిచేయుట	25-00
3.	..	..	పైపు సామాను సప్లయిచేయుట	25-00
4.	..	..	తవుడు, పొడి, ఉలవలు సప్లయిచేయుట	25 00
5.	..	..	కిరసనాయిలు సప్లయిచేయుట	25 00
6.	..	..	కావలసిన ఎండుగడ్డి 40 w స్కూలైపు బల్బులు కావలసినప్పుడు సప్లయిచేయుటకు సీల్డు కొటేషన్లు తీసుకొనబడును.	

ఏడిద 6-2-69 } (సం.) కె. వి. ఎస్. ఎస్. బ్రాహ్మడు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వేలం నోటీసు

గ్రామ పంచాయితీ ఆఫీసు, ఏడిద.

Roc No. 96/69 A 2 Dated 6-2-69

21-2-69 తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుండి పంచాయితీ ఆఫీసు వద్ద 69-70 సంవత్సరమునకు ఈ దిగువ హక్కులు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని బహిరంగ వేలం వేయబడును. మోతుబరి సర్టిఫికెట్టుతో ప్రథమ దరావత్తు కట్టనివారు మరియు యీ పంచాయితీకి బకాయి ఉన్నవారు వేలంలో పాల్గొనుటకు వీలులేదు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును.

వ. నెం.	వివరం	డిపాజిట్టు
1.	69-70 సంవత్సరమునకు ఏడిద పంచాయితీ అధికారములోవున్న మంగళవారం మధ్యాహ్నం, శనివారం ఉదయం సంతలకోసం మరియు గ్రామములోనికి రోజువారి వచ్చు సరుకులపై రుసుములు వసూలు చేసుకొను హక్కు	రు. 200 00
2.	69-70 సంవత్సరమునకు ఏడిద పంచాయితీ అధికారములోవున్న కార్టుస్టాండులో వీధులు వసూలు చేసుకొను హక్కు	50.00

[సం.] కె. వి. యస్. యస్. బ్రాహ్మడు
ఎగ్జిక్యూటివు ఆఫీసరు

టెండరు నోటీసు

గ్రామ పంచాయతీ - మంగళాపురం.

Roc No. 12/69. Dated 7—2—69

కృష్ణాజిల్లా - దివితాలూకా, మంగళాపురం గ్రామపంచాయితీ ఏరియాలో ఈ దిగువ పనులు నిర్వహింపుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సరళ టెండర్లు 21—2—1969 వ తేదీ సాయంత్రం గం॥ 3-00 ల వరకు పంచాయితీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని, లేక వారి అనుమతి పొందినవారిచే గాని స్వీకరింపబడి అదేరోజు సాయంత్రము గం॥ 3-30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. ప్రతి పనికి దారితెరుగుగా చూపబడిన మొత్తమును దరావతుగా ఆఫీసులో చెల్లించి, రసీదు పొంది టెండరుకు జతపర్చవలెను. ఇతర వివరములు టెండరు షరతులు ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

వరుస నెంబరు	పని వివరం	ఎస్టిమేటు మొత్తము రూ.	చెల్లించవలసిన దరావతు రూ.
1.	ముత్రాచుపాలెం నుండి కారిపాట వంతెనవరకు మెటలురోడ్డు మరమ్మతు చేయుట	4,500-00	225-00
2.	గొల్లపాలెం రోడ్డునుండి జెడ్. పి. మెటలురోడ్డు వరకు మెటల్‌రోడ్డు మరమ్మతు చేయుట	2 000-00	100.00
3.	ఉప్పు చెర్వువద్ద నుండి డి. వెంకట సుబ్బయ్యగారి యింటివరకు మట్టిరోడ్డు రిపేరు చేయుట	2,400-00	120-00
4.	జడ్. పి. రోడ్డునుండి డి. సుబ్బయ్యగారి చావడి వరకు క్వారీ రబ్బిష్ వేయుట	4,200-00	210-00
5.	జడ్ పి. రోడ్డు నుండి పి. డబ్ల్యు. డి. బోదె వరకు మట్టిరోడ్డు నిర్మించుట	430.00	25-00
6	జడ్. పి. రోడ్డునుండి కె. శివయ్యగారి యింటి వరకు క్వారీ రబ్బిష్ వేయుట	1 000-00	50.00
7.	కె. కోటయ్యగారి యింటివద్ద నుండి మంగలవారి చెర్వు తూము గట్టువరకు మట్టిరోడ్డు నిర్మించుట	900.00	45-00
8.	డి. బసవపున్నయ్యగారి యింటివద్దనున్న నూతికి ప్లాట్‌ఫారం కట్టుట	700-00	35.00
9	సూజేలు రోడ్డు నుండి కె. బ్రహ్మయ్యగారి చేను వరకు మట్టిరోడ్డు వేయుట	460-00	25.00
10.	మంగలవారి చెర్వువద్ద నుండి గొంకోలు వరకు మట్టిరోడ్డు పోయుట	400-00	20-00
11.	నారాయణు చెర్వు వద్ద నుండి జడ్. పి రోడ్డు వరకు మట్టిరోడ్డు పోయుట	400.00	20.00
12.	దూజేలు రోడ్డు నుండి పి హెచ్. అంజయ్యగారి కావిడివరకు మట్టిరోడ్డు పోయుట	250-00	15-00
13.	ముత్రాచుపాలెంలో 3/0 డిటియూబులకు ఆర్. సి. సి. వరం బాక్సు ప్లాటుఫారం రిపేరుచేయుట	130 00	10-00

వి. వి. కృష్ణారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఉపాధ్యాయమహా సభలో ప్రసంగిస్తున్న శ్రీ వి. వి. కృష్ణారావు, శ్రీ కొట్టి వెంకటేశ్వర్లు శ్రీ బి. వి. సుబ్బయ్యగారలు



ఏలూరు ప్రాథమికోపాధ్యాయుల మహాసభ - జండా ప్రతిష్టాపన

అధునాతన వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యం

తిరుపతి వ్యవసాయ కళాశాలలో ప్రధాని ఉద్ఘాటన

తిరుపతి, ఫిబ్రవరి 9

కొత్త శాస్త్రీయ పద్ధతులద్వారా భూమిని సాగుచేసే విధానాన్ని దేశవ్యాపితంగా రైతులలో ప్రచారం గావించాలని నేడు ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నొక్కి చెప్పారు.

ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ శ్రీమతి గాంధీ పై విషయాన్ని చెప్పారు.

వ్యవసాయంలో స్వయం సమృద్ధత సాధించాలనే అంశం ఇక రెండు నెలల్లో ప్రారంభం కానున్న నాల్గవ ప్రణాళికలో ఉద్దేశింపబడిందని శ్రీమతి గాంధీ అన్నారు.

గత మూడు ప్రణాళికల్లో వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయటం జరిగింది. వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం రెండూ అవసరమైనవే. పరస్పర ఆధారిత పరిశ్రమలైనందువల్ల దేనికి ప్రాముఖ్యతయివ్వాలో ఎంచుకోలేకపోయాం. భూమినుండేకాతీయాదాయంలో సగం మొత్తం లభిస్తున్నది. నాల్గవ ప్రణాళికలో ఆహార ధాన్యాల దిగుమతి చేసుకోవడానికి స్వస్తి చెప్పగలమని ఆమె చెప్పారు.

వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఆర్థిక వేత్తలు సమస్యలను లోతుగా పరిశీలించి చిన్న రైతులకు సహాయ కారిగా వుండే శాస్త్రీయ పద్ధతులను రూపొందించాలి. చిన్నరైతులు చిన్న కమతాల నుండి అత్యధిక లాభాన్ని పొందే విధంగా మన వ్యవసాయ పద్ధతులను తయారు చేయాలని ప్రధాని ప్రసంగించారు.

చాలా అరుదుగా లభించే మొక్కలు, వృక్షాల జాతులు క్రమంగా అదృశ్యమౌతున్నాయనీ, వానిని రక్షించవలసిన అవసరం ఎంతో వుందనీ ఆమె తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

దేవస్థాన నిధులను విద్యాసంస్థలపై ఖర్చుచేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం దూరదృష్టిని ఆమె మెచ్చుకున్నారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర గవర్నర్ శ్రీ కందూభాయ్ దేశాయ్ అధ్యక్షత వహించారు.

విద్యార్థులకు హితవు

నా దేశం అభివృద్ధికొరకు నేను ఏమి చేయగల్గుతాను" అనే దేశభక్తి భావంతో ప్రతి విద్యార్థి ముందుకు రావాలని, శ్రీ వేంకటేశ్వరుని పత్రభాగ్యాల్లోవున్న మీద మీ ఖర్చుల్ంలపై వున్న బాధ్యతను గుర్తించి కష్టించి పనిచేసి ఆయనచే పోషింపబడిన అర్చితను వెల్లడించాలని ఆమె అన్నారు.

విద్యార్థి లోకంలో అశాంతికి కారణం

ఇంతవరకు బ్రిటిష్ పద్ధతులపై కొనసాగుతున్న భారతీయ విద్యావిధానంలో మార్పు లేనందువల్లనే విద్యార్థి లోకంలో అశాంతికి కారణమని తెలిపిన డాక్టరు కొఠారి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నానని వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ ఓ. పుల్లారెడ్డి తమ వార్షిక నివేదికలో పేర్కొన్నారు.

స్వల్ప సంఖ్యలో పట్టభద్రుల హాజరు

స్నాతకోత్సవంలో పట్టాలు పొందేందుకు 150 మంది విద్యార్థులుమాత్రమే హాజరైనారు. 418 మంది విద్యార్థులు హాజరు కాలేదు.

భారత్ సహకారంతో సూడాన్‌లో విద్యుత్ సరఫరా లైన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

భారతీయ ఇంజనీరింగ్ సంస్థ సహకారంతో సూడాన్‌లో నిర్మించనున్న విద్యుత్ సరఫరా లైన్‌కు నేడు సూడాన్ అధ్యక్షులు ఇస్మాయిల్ అజహరి ప్రారంభోత్సవం చేశారు.

దీని నిర్మాణానికి దాదాపు రు. 60 కోట్లు వ్యయమవుతుంది. ఈ లైనును రోసియర్స్ డామ్, కర్టంల మధ్య ఏర్పాటుచేస్తారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు ఇస్మాయిల్ ప్రసంగిస్తూ, భారతీయ ఇంజనీరింగ్ సంస్థ ఈ లైను నిర్మాణం చేయటానికి ముందుకు రావడం చాలా సంతోషించతగిన విషయమని అన్నారు. భారత్ సహకారంతో మరికొన్ని ప్రాజెక్టులు సూడాన్‌లో ఏర్పాటు చేసేందుకు ఎస్తుత 500 కిలోమీటర్ల విద్యుత్ సరఫరా మార్గం మొదటిమెట్టుగా వుండగలదని అన్నారు. గాంధీ, నెహ్రూల నాయకత్వం, వారి విధానాలను అనుసరించడం ద్వారా సూడాన్ స్వాతంత్ర్యం సంపాదించుకున్నదని ఆయన పేర్కొన్నారు.

రైతులకుయిచ్చే సబ్సిడీల రద్దు

కేంద్రం ఆలోచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

ఎరువులు, క్రిమినాశక మందులు, విత్తనాలు, చిన్ననీటిపారుదల పెట్టుబడులపై రైతులకు యిచ్చే సబ్సిడీని ఉపసంహరించుకోవాలని కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నది.

దీనికి బదులుగా చిన్నరైతులకు ఉదారంగా అప్పులు యిచ్చేవిషయం ప్రతిపాదింపబడింది. పెద్దరైతులు తమ వ్యవసాయంపై వచ్చే ఆదాయాన్నే తిరిగి వ్యవసాయ అభివృద్ధిపై ఖర్చు చేయవలసివుంటుంది.

గ్రామీణరంగం వ్యవసాయ ఉత్పత్తులపై ఇటీవల వచ్చిన అదనపు ఆదాయాన్ని అనుభవిస్తున్న దృష్ట్యా వ్యవసాయ ఆర్థిక విధానంలో గ్రామీణ మార్పు అవసరం నిస్తున్నట్లు భావింపబడుతోంది.

ప్రణాళిక సంఘం నాల్గవ పంచవర్ష ప్రణాళిక నిమిత్తం తయారు చేసిన ఈ కొత్త విధానంలో కొంత మేరకు వ్యవసాయ ఆదాయంపై ఆదాయపు పన్ను విధించాలనే అంశంవుంది. అయితే రాజకీయ కారణంగా కొన్ని రాష్ట్రాలు యీ పద్ధతిని అమలుపెట్టేందుకు కిష్టతను వెల్లడిస్తున్నాయి.

ఈ మార్పువల్ల వ్యవసాయంపై ప్రభుత్వం పెట్టుబడులు 1965లో తయారుచేయబడి పరిర్దకంగావున్న దశార్థ ప్రణాళికా ముసాయిదాలో తెలుపబడిన పెట్టుబడులకన్నాతక్కువగా వున్నాయి.

ప్రణాళిక అమలు ప్రతిలో రు 2.410కోట్లు వుండగా కొత్తప్రతిపాదనలో రు. 2.284 కోట్లు మాత్రమే ప్రతిపాదింపబడ్డాయి.

ప్రభుత్వ సంస్థలద్వారా రు. 260 కోట్ల అప్పు

వ్యవసాయదారులకు అప్పు యిచ్చేందుకు నాల్గవ ప్రణాళికలో ప్రభుత్వ సంస్థలకు రు 260 కోట్లు కేటాయింపబడ్డాయి. ఈ కేటాయింపుద్వారా వ్యవసాయ రీఫైనాన్స్ కార్పొరేషన్, అగ్రో-యిండస్ట్రీస్ కార్పొరేషన్‌లకు అప్పులు యిచ్చే స్తోమత పెరుగగలదని భావింపబడుతోంది.

ఎరువుల పరపతి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వెంకటయ్య కమిటి చేసిన సిఫారసులవల్ల ఎరువుల వంపకానికి సౌకర్యాలు ఏర్పడుతాయి.

సహకార పరపతిసంస్థలు పటిష్టవంతంగా లేని రాష్ట్రాలలో బదు వ్యవసాయ పరపతి కార్పొరేషన్లను ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు జరిగాయి.

సహకార సంస్థల పటిష్టతకు కృషి

ప్రభుత్వం సహకార సంస్థలకు యిచ్చే ప్రత్యక్ష రుణాలను తగ్గించినా యితరత్రా వాని ఆర్థిక స్తోమతను పెంచటం జరుగుతుంది.

నాల్గవ ప్రణాళికాంతానికి స్వల్పకాలిక, మధ్యకాలిక అప్పులక్రింద యివి రు. 750 కోట్లనుండి రు. 800 కోట్లు యిస్తాయి 1967-68 నాటికి యివి రు. 400 కోట్ల అప్పులు మాత్రమే యిచ్చాయి.

ఇదే విధంగా భూమి అభివృద్ధి బ్యాంకులు ప్రణాళిక ముగిసే కాలంనాటికి దీర్ఘకాలిక అప్పు-క్రింద రు.700 కోట్లు అప్పులు ఇస్తాయని భావింపబడుతోంది.

వాణిజ్యబ్యాంకులు కూడా వ్యవసాయ రంగంపై స్వల్పకాలిక దీర్ఘకాలిక అప్పులు ఇతోధికంగా యిస్తాయి.

మద్య పాన నిషేధ సమితి ప్రదర్శనలు

ఢిల్లీ సారాషాపుల ముందు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

మద్య నిషేధం పట్ల ప్రజల సహకారాన్ని, సానుభూతిని సంపాదించేందుకు ఢిల్లీలోను, ఢిల్లీ చుట్టుపట్ల వున్న సారా దుకాణాల ముందు నేడు అఖిల భారత మద్య నిషేధ సమితి మౌన ప్రదర్శనలు జరిపింది.

కృష్ణాజిల్లా రాజకీయ పాఠశాల ప్రారంభం

విజయవాడ, ఫిబ్రవరి 9

"ఆధునిక ప్రపంచంలో మార్క్సిజం పైపు అనేక దేశాలలో కొత్త వర్గాలు, మేధావులు, యువకులు మొగ్గుచూపుతున్నారు. సోషలిజం నేడు విశ్వమానవ వినాదమయింది. భారతదేశంలో జాతీయ ప్రజాతంత్ర పుష్యమి పురోగమనానికి మార్క్సిస్టు సిద్ధాంత పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం అవసరం" అని కృష్ణా జిల్లా కమ్యూనిస్టు సమితి ద్వితీయ రాజకీయ పాఠశాలను ప్రారంభిస్తూ శ్రీ పై. విజయకుమార్ ఉద్బోధించారు.

ఫిబ్రవరి 9 వ తేదీ సాయంకాలం 5 గంటలకు కంకిపాడు బ్లాక్ కానూరు గ్రామంలో రాజకీయ పాఠశాల ప్రారంభమై ది శ్రీ విజయకుమార్ అరుణపతాకం ఎగురవేశారు. పారంభోత్సవ సభకు జిల్లా కమ్యూనిస్టునాయకులు శ్రీ మైనేని లక్ష్మణస్వామి అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘం తరపున పంచాయతీ అధ్యక్షులు శ్రీ దేవభక్తుని వెంకటేశ్వరరావు గారు స్వాగతం చెప్పారు. ఫిబ్రవరి 14 వ తేదీవరకు పాఠశాల జరుగుతుంది. 14 రాత్రికి కానూరులో బహిరంగసభ జరుగుతుంది. 15 వ తేదీ ఉదయం జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం. సాయంకాలం వ్యవసాయ కార్మికసంఘం. రైతుసంఘం కార్యకర్తల సమావేశాలు జరుగుతాయి.

పాఠశాల కార్యక్రమం యిలావుంటుంది.

ఫిబ్రవరి 10 న తత్వశాస్త్రం: శ్రీ పై. విజయకుమార్. 11 న స్వాతంత్ర్యపోరాటం: శ్రీ తోస్యభట్ల సత్యనారాయణ. 12 న పార్టీ కార్యక్రమం: శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ. 13 న అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం, శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ. 14 న పార్టీ నిర్మాణం: శ్రీ మైనేని లక్ష్మణ స్వామి. పాఠశాల ముగింపు: శ్రీ దాసరి నాగభూషణరావు.

కరాచీ రేవులో పెద్ద అగ్నిప్రమాదం

రు. 2 కోట్ల ప్రత్తిబేళ్లు దగ్ధం

కరాచీ ఫిబ్రవరి 9

కరాచీ రేవులో గత 21 సంవత్సరాలలో ఎన్నడూ సంభవించనంత పెద్ద అగ్నిప్రమాదం సంభవించి రేవులో వున్న 50 000 ప్రత్తి బేళ్ళు దగ్ధమయిపోయాయి. వీటి విలువ దాదాపు 2 కోట్ల మేరకు వుంటుందని అంచనా వేయబడింది.

గత జనవరి 7 వ తేదీన సంభవించిన అగ్నిప్రమాదం వలన కోటి రూపాయల విలువచేసే ప్రత్తిబేళ్ళు దగ్ధమైపోయాయి.

నిన్న రాత్రి సంభవించిన ఈ అగ్నిప్రమాదాన్ని అదుపులో తెచ్చేందుకు అగ్నిమాపక దళం రాత్రంతా ప్రయత్నించవలసి వచ్చింది. నష్టం ఎంతవరకు వుంటుందో అధికారులు తెలియజేయవలసివుంటుంది. ఎగుమతి కొరకు రేవులో వుంచిన ప్రత్తి మొత్తం దగ్ధం అయి వుంటుందని తెలియజేశారు. అయితే అనధికారుల అంచనా ప్రకారం నష్టం 2 కోట్ల రూపాయలకు పైబడి వుంటుంది.

అగ్నిప్రమాదంపై దర్యాప్తు జరిపేందుకు అధికారులను నియమించవలసినదిగా ఉత్తర్వులను జారీ చేయటం జరిగింది. ప్రమాదం ఎందుకు సంభవించిందీ అధికారులు తెలియ చేయలేదు.

నేపాల్, అఫ్ఘన్‌లమధ్య దౌత్య సంబంధాలు

కాఠ్మండు, ఫిబ్రవరి 10

నేపాల్-అఫ్ఘనిస్తాన్‌లు త్వరలోనే తాయదారి కార్యాలయ స్థాయిలో దౌత్యసంబంధాలు ఏర్పాటు చేసుకొనవచ్చును.

ఈ విషయాన్ని ఫిబ్రవరి 16 నుండి నేపాల్‌లో ప్రారంభమైన అఫ్ఘన్‌రాజు పర్యటన సందర్భంగా చర్చించవచ్చునని తెలుస్తున్నది.

వాసీనా మాసా జాయేగా

వేలం ప్రకటన

విశాఖపట్నం ఫారెస్టు డివిజను

విశాఖపట్నం ఫారెస్టు డివిజనులో 1969-70 సంవత్సరానికి నిర్దేశించిన చేపకన్వర్షన్ కూపులు ది. 14-2-69 తేది మధ్యాహ్నం 1.00 గంటకు విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసులో శ్రీ విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచేగాని, వారి అనుమతిని యే యితర ఆఫీసరు వారిచేనైనా బహిరంగముగా వేలం చేయబడును.

పాటదారులు వివరములకై విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసులో ఆఫీసు వేళలందు స్వయముగా గాని, లేక పోస్టుద్వారా గాని సంప్రదించవచ్చును.

(సం.) యస్. యమ్. మదారుద్దీన్,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
విశాఖపట్నం-2.

తణుకు గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

Roc 275/69 A Dt 5-2-69

24-2-1969 వ తేదీ సాయంకాలము గం. 4-0 ల వరకు తణుకు గ్రామ పంచాయితీ స్పెషలు ఆఫీసరువారుకాని, వారి అనుమతి పొందినవారుకాని పంచాయితీ నిబ్బందికి డ్రస్సు నిమిత్తం దిన్నీ కంపెనీ కాకి డిల్లు, మాటీ మరియు చెప్పులు సప్లయి చేయుటకును, డ్రస్సులు కుట్టుటకును సీలువేసిన టెండర్లు తీసుకొనెదరు. టెండర్లు అందజేయువారు యీ దిగువ ధరావతులు చెల్లించి టెండరు ఫారముతో జతపరవలెను. మిగిలిన వివరములు పంచాయితీ కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	వివరం	ధరావత్తు
1.	దిన్నీ కంపెనీ మాటీ, కాకి డ్రిల్లు సప్లయి చేయుటకు	రు. 200.00
2.	బట్టలు కుట్టుటకు	100.00
3.	చెప్పులు సప్లయి చేయుటకు	25.00

(సం.) జి. వెంకట నారాయణ
స్పెషలు ఆఫీసరు

SOVIET UNION Illustrated Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00
SOVIET WOMAN Monthly Magazine — 1 - Year 5 00; 2 - Year 7.00; 3 - Year 10.00
MOSCOW NEWS Weekly Newsmagazine — 1 - Year 4.50; 2 - Year 7.00; 3 - Year 9 00
SPORT USSR Sports Monthly — 1 - Year 4.00; 2 - Year 6.00; 3 - Year 8.00
Soviet Film Screen Monthly — 1 - Year 8.00; 2 - Year 12.00; 3 - Year 16.00
Culture and LIFE Cultural Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00
INTERNATIONAL AFFAIRS Foreign Affairs Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00
SOVIET LITERATURE Literary Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00
New TIMES Political Weekly — 1 - Year 6.00; 2 - Year 9 00; 3 - Year 12.00

Subscription Campaign

GIFT
12-sheet multi-coloured calendar 1969 depicting Folk Dances of the USSR. 2-year and 3-year subscribers will receive, in addition, calendar for 1970 and 1970, 1971 respectively. Calendars limited, subscribe early to avoid disappointment.

COMPETITION — 1969

	GIFT
Collectors of 50 to 250 subscribers	A Diary for 1969
Collectors of 251 to 500 subscribers	Alarm Clock
Collectors of 501 to 800 subscribers	Electric Shaver
Collectors of 801 to 1500 subscribers	Wrist Watch
Collectors of 1501 to 2500 subscribers	Camera
Collectors of above 2500 subscribers	Transistor Radio

FOR TOP COLLECTORS : Ten day's Free Trip to the USSR
All the above collectors will receive, in addition, a Diary for 1969.

A WINDOW ON THE SOVIET UNION

SUBSCRIBE NOW

ADMARK

Visalaandhra Publishing House
Eluru Road Centre :: Vijayawada-2

Visalaandhra Book House
Sultan bazar :: Hyderabad

విశాలాంధ్ర నిర్మాణ సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేములపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆఫ్సెట్ప్రింటర్స్, విజయవాడ-4.